

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 85 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 06-10-2024 | పేజీలు : 7

# 'డ్రగ్స్ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ..'




కాంగ్రెస్‌పై మోదీ ఆరోపణలు

**ముంబయి, అక్టోబర్ 5 (జనస్వరం) :** ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. డ్రగ్స్ సొమ్ముతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో రూ. వేల కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత కేసులో ఓ కాంగ్రెస్ నేత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం మహారాష్ట్రలోని వాసింలో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ డ్రగ్స్ కేసు గురించి ప్రస్తావించారు. యువతను కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాల వైపు నెట్టి.. ఆ సొమ్ముతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని భావిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్‌ను అర్బన్ నక్సల్స్ ముఠా పాలిస్తోందని..ఆ పార్టీ ప్రమాదకరమైన అజెండాను ఓడించేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులతో కాంగ్రెస్ ఎంత సన్నిహితంగా ఉంటుందో ప్రజలు గమనించాలని అన్నారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ కూడా దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులను తమతో సమానంగా పరిగణించదని దుయ్యబట్టారు. భారతదేశాన్ని ఎప్పటికీ ఒకే కుటుంబం పాలించాలని వారు భావిస్తారని ఆరోపించారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ స్థానికంగా ఉన్న జగదాంబ మాత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సంత్ సేవా లాల్ మహారాజ్ సమాధి వద్దకు వెళ్లి సంప్రదాయ ఢంకా వాయించారు. బంజారా విరాసత్ మ్యూజియాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా ముంబయిలో మొట్టమొదటి భూగర్భ మెట్రో లైన్‌ను ప్రారంభించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 18వ విడత నిధులు విడుదల చేశారు. దీని ద్వారా సుమారు 9.4 కోట్ల మంది రైతులకు సుమారు రూ.20,000 కోట్ల సహాయం అందింది.




## ఉచిత ఇసుకపై అసత్య ప్రచారం..

కఠిన చర్యలకు సీఎం ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 5 (జనస్వరం) :** ఉచిత ఇసుకపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠిన చర్యలకు వెనుకాడవద్దని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని మీనాను ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా ఉచిత ఇసుకపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తేలా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ తరహా వ్యవహారాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తున్న ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో నిజానిజాలు వెలికితీసి, బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని గనులశాఖ ముఖ్యకార్యదర్శికి సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

## శ్రీవారి అన్నప్రసాదంలో జెర్రి.. అవాస్తవం

- స్వామివారి అన్నప్రసాదంలో జెర్రి పడిందంటూ ప్రచారం
- ఓ ప్రకటనలో ఖండించిన టీటీడీ
- ఇది కావాలనే చేస్తున్న ప్రచారం అని స్పష్టీకరణ



**తిరుమల, అక్టోబర్ 5 (జనస్వరం) :** వెంకటేశ్వరస్వామి అన్నప్రసాదంలో జెర్రి పడిందన్న ప్రచారంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) స్పందించింది. మాధవ నిలయంలో తాము తిన్న అన్నప్రసాదంలో జెర్రి కనిపించిందని ఓ భక్తుడు చేసిన ఆరోపణలు వాస్తవదూరం అని స్పష్టం చేసింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే వేలాది భక్తులకు వడ్డించడానికి టీటీడీ సిబ్బంది పెద్ద మొత్తంలో అన్నప్రసాదాలను ఎప్పటికప్పుడు తయారు చేస్తారని, అంత వేడిలో కూడా ఏమాత్రం చెక్కుచెదరకుండా ఒక జెర్రి ఉందని ఆ భక్తుడు పేర్కొనడం ఆశ్చర్యం కలిగిస్తోందని టీటీడీ తన ప్రకటనలో పేర్కొంది. ఒకవేళ పెరుగన్నం కలపాలన్నా... ముందుగా వేడి చేసిన అన్నాన్ని బాగా కలియదిప్పి, ఆ తర్వాత పెరుగు కలుపుతారని వివరించింది. అలాంటి సమయంలో కూడా జెర్రి రూపు ఏమాత్రం చెక్కు చెదరకుండా ఉందనడం పూర్తిగా ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని భావించాల్సి వస్తోందని టీటీడీ పేర్కొంది. దయచేసి భక్తులు ఇలాంటి అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

## వైభవంగా తిరుమల బ్రహ్మోత్సవాలు..



చిన్నశేష వాహనంపై శ్రీవారి అభయం

**తిరుమల, అక్టోబర్ 5 (జనస్వరం) :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం స్వామివారిని చిన్నశేష వాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. మురళీకృష్ణుడి అవతారంలో ఆయన భక్తులకు అభయప్రదానం చేశారు. 10 గంటల వరకు చిన్నశేష వాహనసేవ కొనసాగనుంది. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపన తిరుమంజనం, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనసేవ జరగనుంది. పురాణ ప్రాశస్త్యం ప్రకారం చిన్నశేషుడిని వాసుకిగా భావిస్తారు. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి.

వైభవంగా శ్రీవారి హంసవాహన సేవ



శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు రాత్రి శ్రీమలయప్పస్వామి వారు వీణాపాణియై హంస వాహనంపై సరస్వతీమూర్తి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మ వాహనమైన హంస పరమహంసకు ప్రతీక. హంసకు ఒక ప్రత్యేకత ఉంది. అది పాలను, నీళ్లను వేరుచేయగలదు. అంటే మంచిని, చెడును గ్రహించగలిగిన అపురూపమైన శక్తిగలదని అర్థం. అందుకే ఉపనిషత్తులు హంసను పరమేశ్వరునిగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు హంస వాహనాన్ని అధిరోహించి దర్శనమివ్వడం ద్వారా అహంభావాన్ని తొలగించి దాసోహభావాన్ని(శరణాగతి) కలిగిస్తాడని భక్తుల విశ్వాసం.

**టీటీడీలో రివర్స్ టెండరింగ్ రద్దు**

టీటీడీలో రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేశారు. ఈమేరకు ఈవో శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీలో గత ప్రభుత్వం చేపట్టిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని కూటమి ప్రభుత్వం ఇటీవల రద్దు చేసింది. దీంతో అదే విధానాన్ని అనుసరిస్తూ తాజాగా టీటీడీలో ఈవో చర్యలు చేపట్టారు.

## జీవితం - వి"చిత్రం"




twitter : @telugu toonz

## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 06 అక్టోబర్ 2024,

తిథి : శుద్ధ తదియ (ఉ.07:55వ.కు)

నక్షత్రం : విశాఖ (07తా తె.00:13 వ.కు)

బ్రహ్మ ముహూర్తం : తె.04:16ల తె.05:04,

రాహుకాలం : సా.04:10ల నుండి సా.05:38,

యమగండం : ఉ.11:46ల నుండి మ.01:14,

వర్జ్యకాలం : తె.03:51ల, తె.05:51, 7తా తె.04:38, తె.06:38

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 06 అక్టోబర్ 2024

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:56

సూర్యోదయం : ఉదయం గం. 06:07

జొహర్ : మధ్యాహ్నం గం. 12:05

అసర్ : సాయంత్రం గం. 03:27

మగ్రిబ్ : సాయంత్రం గం. 06:01

ఇష : రాత్రి గం. 07:13




జన స్వరం

విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# అక్కడ మొక్కలు మొలిచాయంటే..

**- భూమి అంతమైనట్లే, శాస్త్రవేత్తల తాజా పరిశోధనలో తేలింది ఇదే!**



మంచుతో నిండిని ప్రదేశాలు ఆర్కిటికా, అంటార్కిటికాలు. అయితే, నిరంతరం మంచుతో మెరుస్తూ ఉండే అంటార్కిటికా మరికొంత కాలం తర్వాత మన దగ్గర ఉన్నట్లే చెట్లూ మొక్కలు, మట్టి నేల రూపానికి చేరుకుంటుందంట. అయితే, మంచిదేగా అనుకుంటే పొరపాటు పడ్డట్లే! అంటార్కిటికా తీర ప్రాంతం మంచులో పచ్చదనం వస్తున్న కొద్దీ భూమిపై మరిన్ని ఉత్పాతాలు వస్తున్నాయని అర్థం. అవును. అయితే, ఒకప్పుడు కొద్దిగగా ఉన్న ఈ ఆకుపచ్చ మంచు ఇప్పుడు ఖండాంతరాలకు వ్యాపిస్తోందని ఇటీవల శాస్త్రవేత్తలు గమనించారు. ఇంతకీ, అంటార్కిటికా ఎందుకు పచ్చగా మారుతోంది? అంటార్కిటికా మంచు కరిగిపోతే ఏమి జరుగుతుంది?

మంచుతో నిండిని ప్రదేశా ఆర్కిటికా, అంటార్కిటికాలు. అయితే, నిరంతరం మంచుతో మెరుస్తూ ఉండే అంటార్కిటికా మరికొంత కాలం తర్వాత మన దగ్గర ఉన్నట్లే చెట్లూ మొక్కలు, మట్టి నేల రూపానికి చేరుకుంటుందంట. అయితే, మంచిదేగా అనుకుంటే పొరపాటు పడ్డట్లే! అంటార్కిటికా తీర ప్రాంతం మంచులో పచ్చదనం వస్తున్న కొద్దీ భూమిపై మరిన్ని ఉత్పాతాలు వస్తున్నాయని అర్థం. అవును. అయితే, ఒకప్పుడు కొద్దిగగా ఉన్న ఈ ఆకుపచ్చ మంచు ఇప్పుడు ఖండాంతరాలకు వ్యాపిస్తోందని ఇటీవల శాస్త్రవేత్తలు గమనించారు. ఇంతకీ, అంటార్కిటికా ఎందుకు పచ్చగా మారుతోంది? అంటార్కిటికా మంచు కరిగిపోతే ఏమి జరుగుతుంది?

సహజత్వానికి భిన్నంగా ఏది జరిగినా అది వినాశనానికే దారి తీస్తుందనడంలో సందేహం లేదు! ప్రస్తుతం అంటార్కిటికాలో కూడా ఇదే జరుగుతుంది. తెల్లని మంచుతో కప్పుకుపోయిన ఈ ఖండం ఇప్పుడు ఆకుపచ్చని ప్రదేశంగా మారుతుంది. ఇటీవలి అంటార్కిటికా ఫొటోలు చూస్తే.. ఇది ఖచ్చితంగా అంటార్కిటికా కాదు పచ్చని మైదానాలుండే కశ్మీర్‌లాంటి ఏదో ప్రదేశం అనుకునే అవకాశం ఉంది. అంతలా మారింది అంటార్కిటికా. అయితే, ఇంతటి మార్పుకు కారణం మాత్రం వాతావరణ మార్పులేనని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే, అంటార్కిటికా మంచు ఆకుపచ్చగా మారుతుందని అంటున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వేడెక్కే ఉష్ణోగ్రతలు 'ఆకుపచ్చ మంచు' ఏర్పడటానికి, అది వ్యాప్తి చెందడానికి సహాయపడతున్నాయనీ%ొ% అంతరిక్షం నుండి చూసినప్పుడు ఈ వ్యాప్తి స్పష్టంగా అర్థమవుతుందని ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం వెల్లడిస్తోంది.

మొదటిసారి భారతదేశానికి చెందిన జీవశాస్త్రవేత్తలు, 2017 లో ఈ మంచు ఖండంలో జరిపిన పరిశోధనల్లో ఒక రకమైన నాచు జాతికి చెందిన కొత్త మొక్కలను కనుగొన్నారు. ఇవి కొత్త జాతి మొక్కలని నిర్ధరించడానికి శాస్త్రవేత్తలకు ఐదేళ్లు పట్టింది. ఈ పరిశోధనా ఫలితాలను 'జర్నల్ ఆఫ్ ఆసియా-పసిఫిక్ బయోడైవర్సిటీ' అనే ప్రముఖ అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు. పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఈ శాస్త్రవేత్తలు తాము కనుగొన్న కొత్త జాతి మొక్కలకు 'బ్రయం భారతీయెన్సిన్స్' అని నామకరణం చేశారు. అంటార్కిటికాలో ఉన్న ఒక భారత పరిశోధనా కేంద్రానికి భారతి అనే పేరు ఉంది. దానిపేరు మీదుగా ఈ మొక్కలకు ఈ నామకరణం చేశారు. అయితే, ఇలాంటి పచ్చని నాచు ఇది వరకు ఎప్పుడూ అంటార్కిటికాలో గమనించలేదు. అందుకే, ఈ పరిణామం శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తోంది.

అంటార్కిటికాలో 1 శాతం మాత్రమే మంచు లేని ప్రాంతం ఉంది. అలాంటిది, ఇప్పుడు ఈ పచ్చదనం తీర ప్రాంతమంతా వ్యాపించే అవకాశం కనిపిస్తోంది. అయితే, ఈ మొక్కలు జీవించడానికి పొటాషియం, భాస్వరం, సూర్యరశ్మి, నీరుతో పాటు నైట్రోజన్ కూడా అవసరం. ఇక, రాయి, మంచుతో కూడిన ఇలాంటి ప్రదేశంలో నాచు ఎలా మనుగడ సాగించిందనేది ఎవ్వరికీ అర్థం కాని ప్రశ్న. అయితే, ఈ నాచు ప్రధానంగా పెంగ్విన్ పక్షులు అధిక సంఖ్యలో గుడ్లు పొదిగే ప్రాంతాల్లోనే పెరిగిందని శాస్త్రవేత్తలు గుర్తించారు. పెంగ్విన్ మలంలో నైట్రోజన్ ఉంటుంది గనుక, ఈ కొత్త జాతి నాచు మొక్కలు పెంగ్విన్ మలంపై ఆధారపడి జీవించాయని పరిశోధకులు అంచనాకు వచ్చాయి. అయితే ఇక్కడి వాతావరణంలో పెంగ్విన్ ఎరువు కుళ్లిపోదు కాబట్టి, అది మొక్కల పెరుగుదలకు లాభదాయకంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

వాస్తవానికి, అంటార్కిటికా ఖండంలో ఒక ఆరు నెలలు సూర్యుడు అస్సలు కనిపించడు. ఉష్ణోగ్రతలు మైనస్ 76 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో కూడా మంచు కింద ఈ మొక్కలు ఎలా మనుగడ కొనసాగించాయన్నదే ఇంకా అంతు చిక్కని అంశం. నిజానికి, ఆ సమయంలో ఈ నాచు మొక్కలు పూర్తిగా ఎండిపోయి, దాదాపు విత్తనాల్లా మారిపోయి ఉండాలి. మళ్లీ, సెప్టెంబర్‌లో వేసవి ప్రారంభమై, సూర్య కిరణాలు పడ్డాక మళ్లీ మొలకెత్తాయేమో అని అనుకుంటున్నారు. వేడికి మంచు కరుగుతున్నప్పుడు ఆ నీటిని పీల్చుకుని మొక్కలు చిగురిస్తూ ఉండవచ్చని భావిస్తున్నారు.

ఈ మంచుఖండంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న క్రమంలో వాతావరణ మార్పుల ప్రభావాన్ని గమనించారు. కరిగిపోతున్న హిమనీనదాలు, బీటలు వారిన మంచు పలకలు, వాటిపై పేరుకుంటున్న సరస్సులను పరిశోధకులు గుర్తించారు. ఇందులో భాగంగానే అంటార్కిటికాలో పచ్చదనం విస్తరిస్తోందనీ.. గతంలో ఈ మంచుఖండంలో మనుగడ సాగించలేకపోయిన సమశీతోష్ణ మొక్కలు కూడా ఇప్పుడు అక్కడ ఎక్కువగా కనిపిస్తున్నాయనీ.. గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఈ ఖండం వేడెక్కడం ఈ విపరీతానికి కారణం అని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంటార్కిటికా పచ్చదనాన్ని సంతరించుకుంటోంది అనే వాస్తవం ఆందోళన కలిగిస్తోంది.

## ఎడిటోరియల్

దట్టమైన మంచు పలకల కింద ఏముందో ఇవ్వరికీ తెలీదు. అవి కరిగిపోతే ఏం బయటపడతాయో కూడా చెప్పలేని పరిస్థితి. ముఖ్యంగా.. మంచు కరిగిపోతే వందల వేల సంవత్సరాల నాటి వ్యాధికారకమైన సూక్ష్మక్రిములు అనేకం బయటపడే అవకాశాలున్నాయి. అదే గనుక జరిగితే మానవాళికి మరింత ముప్పు పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు.

ఇప్పుడు, దక్షిణ అమెరికా కొనకు ఉత్తరాన ఉన్న అంటార్కిటికా మంచు పర్వతాల గొలుసు, ప్రపంచ సగటు కంటే చాలా వేగంగా వేడెక్కుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత నాలుగు దశాబ్దాలలో ఈ కఠినమైన వాతావరణంలో పచ్చదనం 10 రెట్లు పెరిగిందని కనుగొన్నారు. నేచర్ జియోసైన్స్ జర్నల్‌లో దీనిపై పూర్తి వివరాలను ప్రచురించారు. 1986లో అంటార్కిటిక్ ద్వీపకల్పంలో 0.4 చదరపు మైళ్ల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న వృక్షసంపద 2021 నాటికి దాదాపు 5 చదరపు మైళ్లకు చేరుకుందని అధ్యయనం కనుగొంది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతం పచ్చగా మారుతుంది. 2016-2021 మధ్య 30% కంటే ఎక్కువ వేగవంతమైంది. ఈ వేసవిలో, జూలై మధ్య నుండి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 50 డిగ్రీల ఫారెన్‌హీట్ వరకు పెరగడంతో ఖండంలోని కొన్ని ప్రాంతాలు రికార్డు స్థాయిలో వేడిని ఎదుర్కొన్నాయి. మార్చి 2022లో, ఖండంలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 70 డిగ్రీలకు చేరుకున్నాయి. ఇది ఈ భాగంలో ఇప్పటివరకు నమోదైన అత్యంత తీవ్రమైన ఉష్ణోగ్రత.

ఈ అనూహ్య మార్పులతో అంటార్కిటికాలో ఎంత పచ్చదనం పెరిగితే, అంత ఎక్కువ నేల ఏర్పడుతుంది. దీని వల్ల స్థానిక వన్యప్రాణులకు కూడా ముప్పు ఉంది. అంటార్కిటిక్ ద్వీపకల్పానికి టూరిస్ట్‌లు తాకిడి కూడా నానాటికీ పెరుగుతూనే ఉంది. పరిశోధనలు, పర్యాటకం పేరుతో కూడా అంటార్కిటికాలో కొత్త జాతి గింజలు, నాచు తదితరాదులు చేరుకుంటున్నాయి. ఇది, ఇక్కడ కొత్త రకమైన పచ్చదనానికి కారణం అవుతుంది. మానవ తప్పిదాలు, పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం ప్రపంచ మానవాళికి పెనుముప్పుగా పరిణమిస్తున్న ఈ తరుణంలో అంటార్కిటికాలో మార్పు మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితులే కొనసాగితే అంటార్కిటికాలో భూమి ఏర్పడినప్పటికీ.. మిగిలిన సముద్ర తీర ప్రాంతాల్లోని భూమి నీటిలో మునిగిపోయి, సముద్రాలుగా మారతాయి. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం భూతాపం వల్ల సముద్రం ఏటా 3 మిల్లీమీటర్ల ఎత్తు పెరుగుతోంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ఆమోదించిన పారిస్ ఒప్పందాన్ని సీరియస్‌గా అమలు చేయకపోతే.. భూమి నాశనం అతిత్వరలోనే అనివార్యంగా మారుతుంది.

**- internet sources**

## కూతురి కోసం.. ఓ తండ్రి మనోవేదన

### చిట్టితల్లి.. ఇంకెంత కాలం ఈ దూరం..



తనకు కూతురు పుట్టిందని తెలుసుకున్న
ఆ తండ్రి ఆనందానికి అవధులు లేవు..
దానికి వెలకట్టలేము కూడా..
తను ఇంటికి వస్తే
రాణిలా చూసుకోవాలని మురిసిపోయాడు..
కానీ, ఎవరి దిష్టి తగిలిందో మరి..
తన తండ్రి ప్రేమకు దూరంగా చిట్టితల్లి.. ఓ వైపు..
కూతురిని కంటి చూపు మేరలో లేకుండా రాబంధులు.. ఓ వైపు..
ఏం శివయ్య.. నీకు తగ్గునా..
దగ్గర చేయలేనప్పుడు ముడి ఎందుకు వేస్తావయ్యా..



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## సీరియల్

## నాన్న

శంకర్ మహేష్ ఇద్దరు నిశ్శబ్దంగా ప్రయాణిస్తున్నారు. శంకర్ ఏదో దీర్ఘంగా ఆలోచించడం మొదలుపెట్టాడు. ఉన్నట్లుండి మహేష్ తో అన్నా మీరు ఎందుకు నక్సలైట్లుగా మారారు? మీకు వృత్తిలో ఆనందం ఉంటుందా? అసలు మీరేం పనిచేస్తుంటారు? మీకు జీతాలు ఎవరిస్తారు? ఈ నక్సలైట్ల పనిలో కూడా లీడర్ ఉంటారా? ఆయన ఎక్కడ ఉంటాడు?అని ఒకదానిమీదొకటి ప్రశ్నలతో ముంచేస్తున్నాడు శంకర్.

నక్సలిజం అంటేనే పోరాటంతో కూడిన పని. ఇందులో చావుకి బతుక్కి మధ్యలో నలగిపోతుంటాం. కానీ మేము చేసే పనిలో ఆనందం ఏంటంటే పేదల కన్నీళ్లు తుడుస్తాం. వాళ్ళ ఆనందాన్ని మా ఆనందంగా భావిస్తాం. ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం దొరకాలని తాపత్రయపడతాం. మాకు జీతాలేముండవు. బాగా డబ్బున్నోళ్లు, జమీందారులు, పేదల దగ్గర భూమిని తాకట్టులో పెట్టుకుని వాళ్ళకి అప్పులు ఇస్తారు. అమాయకులు కదా ఏమి తెలియకుండా ఆస్తుల కాగితాలు ఇచ్చేస్తారు. ఆ తర్వాత వాళ్లకి ఎక్కడికి పోవాలో తెలీక ఇంకా పోలీస్ స్టేషన్కి వెళ్తారు. అక్కడ పోలీసులు కూడా లంచం తీసుకుని జమీందారులకి సపోర్ట్ చేస్తారు. అందుకే మా దగ్గరకు వచ్చి వాళ్ళ కష్టాలు చెప్పుకుంటారు. బయట కొందరు రచయితలు, కవులు మా నక్సలిజం గురించి గొప్పగా పాటలు రాయడం వల్ల కవితలు చెప్పడం వల్ల మా దగ్గరకు వస్తుంటారు. వాటిని చదివి యువత మా ఉద్యమాల్లో చేరుతారు. ఇక మా లీడర్ల గురించంటావా, మాక్కూడా లీడర్స్ ఉంటారు. వాళ్ళను మేము ఎందుకు లీడర్‌గా ఎంచుకుంటామంటే వాళ్లకి తెలుసు ఎవరిని ఎక్కడ ఎలా దెబ్బ కొట్టాలని, ఎవరికీ ఎక్కడ ఎలా సహాయం చేయాలని, పోలీసుల కంటే పడినప్పుడు ఎం చేయాలని, వాళ్ళ ఆలోచనలను బట్టి మేము వాళ్ళని లీడర్‌గా భావిస్తాను అని మహేష్ చెప్తాడు. మరి మీకు భోజనాలు ఎవరు ఏర్పాటు చేస్తారన్న? మీకు ఏదైనా అవసరమైతే లేక మీకు ఏదైనా సమాచారం తెలియాలంటే ఏం చేస్తారు? అని మళ్ళీ ప్రశ్నిస్తాడు. బయట చాలామంది ఉన్నారు మాకు సహాయం చేయడానికి. నీకో విషయం చెప్పనా! పోలీసులలో కూడా ఉన్నారు మాకు సహాయం చేసే వాళ్ళు. ఇకపోతే ఆడవాళ్లు స్ట్రిక్ట్‌గా ఉండే పోలీస్ ఆఫీసర్ల కళ్ళు కప్పి, అటవీశాఖ అధికారులు కళ్ళు కప్పి మాకు భోజనం తీసుకొచ్చేవాళ్ళు. ఒకవేళ ఏ పోలీసులుకైనా తెలిస్తే ఇక మా జీవితాలు మునిసిపోయినట్టే. ఇక్కడ నువ్వు గమనించాల్సిన విషయం ఏమిటంటే మా నక్సలైట్లలో కూడా పోలీసులకు సహాయం చేసే వాళ్ళు ఉన్నారు. వాళ్ళు ఎవరో మాకు దొరికితే వాళ్ల కథ ముగిసినట్టే అంటూ ఇంకా నక్సలైట్ల యొక్క గొప్పతనాన్ని వాళ్ళు చేసిన సహసాన్ని అన్నింటినీ వివరిస్తాడు మహేష్. ఇదంతా విన్న తర్వాత శంకర్‌కి నక్సలైట్లపైన గౌరవం కలుగుతుంది. మీకు కుటుంబాలు ఏం ఉండవా అన్నా? అని మళ్ళీ ప్రశ్నిస్తాడు. కుటుంబాన్ని అంతా వదిలేసే ఇక్కడికి వచ్చేస్తాం. ఒక రకంగా ఇది కూడా సన్యాసం లాంటిది అనుకో అంటు నవ్వుతాడు మహేష్.

సన్నగా చినుకులు రావడం మొదలవుతుంది అందుకని వేగంగా అడగలేస్తూ వెళ్తారు. ఒక జలపాతం కనిపిస్తుంది. నీకు స్నానం చేయాలనిపిస్తే వెళ్ళి చేసిరా అనే మహేష్ అంటాడు. పర్లేదన్న మొహం కడుక్కొని వచ్చేస్తాను అని వెళ్తాడు శంకర్. మహేష్ కూడా వెళ్లి మొహం కడుక్కొని భుజం పైన టవల్ తో మొహం తుడుచుకుంటాడు. సరే వర్షం గట్టిగా వచ్చేలా ఉంది మనం జోరుగా వెళ్లి పోదాం అని మహేష్ అంటూ వడివడిగా అడగలేస్తాడు. అదిగో ఆ కొండలు చూసావా ఆ కొండ ఎక్కి దిగితే ఎల్లమ్మ గుడి వస్తుంది. ఆ గుడికి తూర్పుగా వెళ్తే క్రిష్ణగిరి చేరుకుంటాం. ఆ కృష్ణగిరిలోనే జగదాంబక్క ఇల్లుంది. అని మహేష్ వివరిస్తూ ఉంటాడు. ఇంతలో శంకర్ మళ్ళీ ఏదో అడగబోతూ.. అన్నా! ఇంతకీ జగదాంబక్క ఎవరు అని అడుగుతాడు. చెప్పాను కదా మాకు భోజనాలు బయట నుంచి తీసుకొని రావడానికి ఆడవాళ్లు మాకు చాలా సహాయం చేస్తారని అందులో జగదాంబక్క ఎక్కువగా మాకు తోడుగా ఉంటుంది. ఎందుకంటే ఆ అక్క భర్తని ఒకడు చంపేసాడు. ఎవరికి చెప్పాల తెలియక మాకు చెప్పింది. ఎవరు చంపారూ, ఏంటీ అని తెలుసుకుంటే వాళ్ళ ఊరు సర్పంచ్ చంపేశాడు అని తెలిసింది. ఎందుకంటే అప్పు తీర్చేసినా ఇంకా వడ్డీ కట్టాలి ఇంకా అంత కట్టాలి, ఇంత కట్టాలి అని ఎక్కువగా డబ్బు లాగుతూనే ఉండేవాడు. ఒక రోజు వాళ్ళ భర్త ఎదురు తిరిగి ప్రశ్నిస్తే చంపేశాడట. ఆ విషయం తెలుసుకుని అతన్ని అడవిలోకి తీసుకుని వచ్చి సుమారు 20 రోజులు తిండి పెట్టకుండా చెట్టు కట్టేసి జగదాంబక్కతోనే కొట్టించాం. అక్కకు రావలసిన డబ్బు, పొలం కాగితాలు తిరిగి ఇప్పించాము. కాబట్టి ఆ అక్క మాకు ఎప్పుడు సహాయం చేస్తూ ఉంటుంది.

**ముఖ్య గమనిక :** ఇక్కడ పోలీసులను చులకన చెయ్యాలనో, లేక నక్సలైట్లను ఎక్కువ చెయ్యాలనో నా ఉద్దేశం కాదు.

(ఇంకా ఉంది)




రచయిత్రీ
ధాత్రి

# నిఘా నీడలో రాజధాని శంకుస్థాపన ప్రాంతం







**గుంటూరు, అక్టోబర్ 5 (జనస్వరం) :** దేశంలోని పవిత్ర క్షేత్రాలు, పుణ్యనదుల జలాలతో ఏర్పాటు చేసిన శంకుస్థాపన ప్రాంగణం రాజధాని అమరావతి శంకుస్థాపన ప్రాంతం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ప్రాంగణంలో నవనగరాల నమూనాలతో మ్యూజియం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. నాడు రాష్ట్ర నలుమూలల నుంచి జనం ఈ ప్రాంగణ సందర్శన కోసం వచ్చేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. మ్యూజియంలోని నవనగర నిర్మాణ నమూనాలను ధ్వంసం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ఈ ప్రాంగణాన్ని బాగు చేయించింది. మ్యూజియం చుట్టూ 16 నిఘా కెమెరాలను ఏర్పాటు చేసింది. రోజూ శుద్ధి చేసేందుకు పారిశుధ్య సిబ్బందిని, కాపలాదారులను నియమించింది.

# అమరావతికి త్వరలో కొత్త రైల్వే లైన్

**- ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు లైన్ సర్వే పూర్తయింది**

**- రైల్వే బోర్డు ఆమోదం, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం**

**- విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్ పరిధిలోని ఎంపీలతో సమావేశం**

**- అభివృద్ధి పనులు వివరించిన జీఎం అరుణ్ కుమార్**

**విజయవాడ, అక్టోబర్ 5 (జనస్వరం) :** దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఏపీకి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో రైల్వే లైన్ ఏర్పాటునకు సర్వే పూర్తి అయిందని జీఎం పేర్కొన్నారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు లైన్ సర్వే పూర్తయిందని, రైల్వే బోర్డు ఆమోదం, నిధులు మంజూరు కాగానే కొత్త రైల్వే లైన్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్ పరిధిలోని పార్లమెంట్ సభ్యులతో శుక్రవారం విజయవాడ సత్యనారాయణపురం వద్ద ఉన్న ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 73 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని ఈ సందర్భంగా జీఎం తెలిపారు. తిరుపతి, నెల్లూరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.21వేల కోట్ల రైల్వే లైన్ల ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ఎంపీలు చేసిన ప్రతిపాదనలను రైల్వే బోర్డుకు నివేదిస్తామని ఆయన తెలిపారు. పలు అభివృద్ధి అంశాలపై తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. బడ్జెట్‌లో ఏపీలో రైల్వే ప్రాజెక్టులకు రూ.9,151 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఏపీలో రూ.21వేల కోట్ల పనులు జరుగుతున్నాయని, అందులో 1,687 కిలోమీటర్ల కొత్త, డబుల్, ట్రిపుల్ లైన్ పనులు ఉన్నాయని చెప్పారు. ఏపీలో 97 శాతం రైల్వే లైన్లు విద్యుదీకరణ జరిగాయని వివరించారు. గత మూడేళ్లలో తొమ్మిది ఆర్వోబీలు, 79 ఆర్‌యూబీలు నిర్మించామని, వివిధ స్టేషన్లలో 35 పుట్ ఓవర్ బ్రిడ్జలు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మరో 12 బ్రిడ్జీలు ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయనున్నామని తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**శేరిలింగంపల్లి, అక్టోబర్5 (జనస్వరం) :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలనుతెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిహెచ్ఎల్ టౌన్షిప్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను ఒకచోట పేర్చి కళాశాలలో విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ ఆటలతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో కళాశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఆటలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ ఎన్నిక

## - 55 మంది సభ్యులను ఎన్నుకొన్న కమిటీ సభ్యులు

**భైంసా అక్టోబర్ 5 జనస్వరం :** కొన్ని నెలలు క్రితం ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది, కోర్టు ఇచ్చిన తీర్పుపై వ్యతిరేకస్తూ ముధోల్ నియోజకవర్గం నుంచి ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి ఏర్పాటు చేశారు. కమిటీ ఏర్పాటు చేసి నియోజకవర్గం స్థాయిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కోర్టు ఇచ్చిన తీర్పుపై మాల ప్రజలతో భవిషత్ కార్యాచరణ కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు భీమ్ రావ్ డోంగ్రే వ్యక్తిగత కారణంతో కమిటీకి రాజీనామా చేశారు. దీంతో శనివారం భైంసా పట్టణంలో బుద్ధ విహార్ లోని కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భైంసా పట్టణ గౌరవ అధ్యక్షులుగా జాడే గంగాధర్. అధ్యక్షులు శంకర్ చంద్రే, ఉపాధ్యక్షులు గంగాధర్ దగ్దే, జనరల్ సెక్రటరీ విఠల్ కాంబ్లే,క్యాసియర్ దర్మాజీ చందనే,మండలం వారీగా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు నూతనంగా ఎన్నుకున్నారు.55 సభ్యులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ వర్గీకరణ అంశం రాజ్యాంగానికి విరుద్ధమని ఈ తీర్పు దళితుల మధ్య చిచ్చు పెట్టెలా ఉందని శంకర్ చంద్రే విమర్శించారు. దీని వల్ల ఎస్సీ ఉప కులాలతో పాటు ఎస్టీలు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు వ్యతిరేకంగా ఈ తీర్పు



ఉందని, దీని వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రీజర్వేషన్ పెంచకుండా అన్నతమ్ములుగా ఉన్న మాల మాదిగలకు కేంద్రం ప్రభుత్వం విడదీస్తుందాని,ఉప కులాలు అన్ని ఒకే గొడుకు కింద ఉండాలని అంబేద్కర్ అన్నారు అని వాగ్మేరే రమేష్ బాబా తెలిపారు.నియోజకవ్గంలోని మాల జాతి ప్రజలు 40 వెలు ఓట్లు ఉన్న ఏమి చేయలేక పోతున్నమని,వాహనం మీద కూర్చున్నాం కానీ డ్రైవర్ లేక బండి ముందుకు పోలేని పరిస్థితి వచ్చిందని కాంబ్లే విఠల్ మండి పడ్డారు. మంద కృష్ణ మాదిగ 35 సంవత్సరాలు నుంచి వర్గీకరణ కోసం పోరాటం చేస్తునే ఉన్నారని తెలియ జేశారు. ఎస్సీ వర్గీకరణ ఉప కులాలకు చెందిన ప్రజలకు నష్టం జరుగుతుందని వాళ్లు కూడా రోడ్డు మీద రావాలని దిగంబర్ అన్నారు.రాజకీయం సంబంధం లేకుండ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి పార్లమెంట్ లో బిల్ ఆమోదం కాకుండా అందరం తిరగ పడాలని సదాశివ్ పేర్కొన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా మన అందరం స్వేచ్ఛగా జీవిస్తున్నాం,కోర్టు మనకు అన్నాయం చేస్తుందని గిరిధర్ జంగ్మే మనో వేదనకు గురియారు.వర్గీకరణ వ్యతిరేకంగా కోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తే ఇటీవల కోర్టు కోటివేత చేసిందని, నిశ్శబ్దంగా కూర్చుంటే పార్లమెంట్ లో బిల్ పాస్ చేస్తారని మండి పడ్డారు. రానున్న రోజుల్లో కమిటీ సభ్యులు పెద్దఎత్తున గ్రామగ్రామాన నిరాహార దీక్షలతో పాటు ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రిటైర్ ఉపాధ్యాయులు.భారతీయ బౌద్ధ మహా సభ సభ్యులు. రాజకీయ నాయకులు,పాల్గొన్నారు.



# జంపపాలెం గ్రామంలో దసరా పండుగ సంబరాలు

**యలమంచిలి, అక్టోబర్ 5 జనస్వరం :** మండలంలోని జంపపాలెం గ్రామంలో శనివారం దసరా పండుగ శోభ విరబూసింది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు....ఏదయా మీదయా మామీద లేదు... అంటూ జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దసరా బాణాలను చేతబూని గ్రామంలో తిరగటం గ్రామస్తులందిరినీ ఆకట్టుకోవడం జరిగిందని అన్నారు. ఎప్పుడో పూర్వకాలంలోని సంప్రదాయాన్ని, జంపపాలెం ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు మరలా తిరిగి నెలకొల్పడం జరిగిందని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులు దసరా సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరినీ తోడ్కొని, విద్యార్థులందరి ఇళ్లకు తిరిగి దసరా పాటలు, పద్యాలు పిల్లలచే పాడించేవారని, చివరిలో జయీభవ... దిగ్విజయీ భవ అంటూ ప్రతి దసరా పాట ముగించేవారని అన్నారు. ఆ సమయంలో ప్రత్యేకంగా చేయబడిన దసరా బాణాలకు అమర్చిన గిలకలలో పూలు వేసి, అవి విద్యార్థులందరి మీదా, తల్లిదండ్రుల మీదా పడేలా




బాణం సంధించేవారు వారిని తెలిపారు. ఉధ్యాయులు, పిల్లలందరినీ దీవించేవారిని, హాజరైన పిల్లలందరికీ, ఆ గృహస్థులు పప్పు బెల్లాలు, మిఠాయిలు వగైరాలను పంచేవారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో సామాజిక స్పృహ పెరుగుతోందని, పాఠశాలకు మరియు సమాజానికి మధ్య మంచి సంబంధం ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థులు దసరా పాటలు, పద్యాలు నేర్చుకోవటం, తోటి విద్యార్థులతో కలసి మంచి కార్యక్రమాల్లో పాల్గొనటం వంటివి అలవరచు కుంటున్నారని, దీనివలన వారు విపరీతమైన మొబైల్ ఫోన్ వాడకం వంటి వ్యసనాలకు దూరం కావడమే కాకుండా, మొబైల్ ఫోన్ ను మంచి విషయాలు తెలుసుకునే విధంగా ఎలా వినియోగించ వచ్చో కూడా నేర్చుకుంటున్నారని అన్నారు. ఇలాంటి సంప్రదాయాన్ని మరలా జంపపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రారంభించారని, జంపపాలెం గ్రామములో వీధులలో తిరుగుతూ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, దసరా పాటలను పాడుతూ, దసరా బాణాలతో పూలు వెదజల్లుతూ, అందరినీ అలరించేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిని చూసి, చాలా మంది గ్రామస్థులు వారి చిన్న నాటి దసరా సంబరాలను మరలా గుర్తుకు తెచ్చుకుంటున్నారని, కొంతమంది గ్రామస్థులు చిన్ననాటి దసరా పాటలను గుర్తుకు తెచ్చుకొని మరీ పాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, కమిటీ చైర్మెన్ కనకారావు, సభ్యులు, తల్లిదండ్రులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మూడువేల మత్స్యకార కుటుంబాలకు తాగునీటి సమస్యకు పరిష్కారం

**చీరాల, అక్టోబర్ 05, జనస్వరం :** దశాబ్దాల కాలంగా, తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న, మత్స్యకారులకు, నూతనంగా ప్రారంభించిన వాటర్ ప్లాంట్ లతో, తాగునీటి సమస్యకు పరిష్కారం దొరక టం ఆనందంగా ఉందని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య హర్షం వ్యక్తం చేశారు. చీరాల మండలం వాడరేవులో, రామానంద ట్రస్ట్ సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంట్లను, లలితానంద ఆశ్రమ పీఠాధిపతి రామానంద సరస్వతి స్వామితో కలిసి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. దీంతో దశాబ్దాల కాలంగా తాగునీటికోసం, ఇబ్బంది పడుతున్న, 3వేల మత్స్యకార కుటుంబాలకు తాగునీటి సమస్య తీరనుందని, ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. సముద్రతీర ప్రాంతమైన వాడరేవులో, ఉప్పునీటితో దశాబ్దాల కాలంగా, దప్పిక తీర్చే మంచి నీరు దొరకక, తాగునీటి సమస్యతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, తాగునీటి కోసం వాడరేవు ప్రజలు తమను కలవడంతో, రామానంద సరస్వతి స్వామీజీ సహకారంతో, నేడు ఈ మంచి కార్యక్రమానికి, ముందడుగు వేయడం జరిగిందన్నారు. వాడ రేవులో తాగునీటి సమస్యను, శాశ్వతంగా పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కా ర్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కనుల పండువగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

**చీరాల, అక్టోబర్ 05, జనస్వరం :** చీరాలకు చెందిన గీతా యంగ్ సైంటిస్ట్, జాతీయ సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనల విజేతలకు, బహుమతి ప్రధానోత్సవం, విజయవాడ దగ్గర ఆర్కే కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో కనుల పండువగా జరిగింది.ఆర్. కె. ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నేత మద్దులూరి గౌరీ అమర్నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని, విజేతలకు బహుమతులను అందజేసి, వారిని అభినందించారు. తొలుత గీతా సంస్థ ప్రతినిధులు అమర్నాథ్ కు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో చీరాల గీతా సంస్థ చైర్మన్ వలివేటి మురళీ కృష్ణ, బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్(ముంబై)శాస్త్ర వేత్త ఎస్.సాయికృష్ణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ య్య, ఐ. సాయిరామ్, పేరకం శ్రీమన్నారాయణ, బాపట్ల జి ల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, కిరణ్, వెన్నెల, వలివేటి భరత్ తదితరులు పాల్గొన్నారు.




# బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించిన శేషు బ్రదర్స్

రేణిగుంట, అక్టోబర్5 (జనస్వరం) : శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నాడు గరుడసేవను పురస్కరించునందున రేణిగుంట పట్టణానికి చెందిన శేషు బ్రదర్స్ భారీ అన్నదాన కార్యక్రమాన్ని రేణిగుంట లోని వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం నందు నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా విచ్చేసి స్వామి యొక్క అనుగ్రహాన్ని ఆశీస్సులను పొంది దర్శన భాగ్యాన్ని పొందారు. ఈ శుభ సందర్భంగా శేషు బ్రదర్స్ మాట్లాడుతూ ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల వేడుకలను భక్తిశ్రద్ధలతో కుటుంబముతో కలిసి పట్టణ భక్తుల నడుమ భారి అన్నదాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయము ప్రాంగణం నందు నిర్వహిస్తామని అదే నేపథ్యంలో ఈ ఏడాది కూడా అంతే భక్తిశ్రద్ధలతో స్వామి యొక్క అనుగ్రహంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని శేషు బ్రదర్స్ తెలియజేశారు. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి స్వామి యొక్క దర్శనం పొందడం తమకు చాలా సంతోషంగా ఉందని ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేషు బ్రదర్స్ కుటుంబ సభ్యులు, ఆలయ ఇంచార్జ్ పార్తిబన్, ధ్యాన మందిరం సభ్యులు పాల్గొన్నారు





జనస్వరం www.janaswaram.com తెలంగాణ

# డిజిటల్ కార్డ్ సర్వే చేపట్టిన డిప్యూటీ కమిషనర్

**జనస్వరం, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతిష్టాత్మకమైన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే జూబ్లీహిల్స్ నియోజకవర్గం, జిహెచ్ఎంసి యూసుఫ్ గూడా సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీనరసింహ నగర్ లో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ డిజిటల్ కార్డు ద్వారా లభించే ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణ, యహ్యా కమల్ ఇంక జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

**జనస్వరం, హైదరాబాద్ :** దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సందర్భంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం, వెంకటగిరి లో కొలువుదీరిన అమ్మవారికి మూడో రోజు భక్తులు అమ్మవారికి విశేష వైవిధ్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా దసరా శరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వెంకటగిరిలోని శ్రీ వీర ఆంజనేయ స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ అన్నపూర్ణ అమ్మవారి శనివారం విశేష అలంకరణ చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించిన పంతులు సందీప్ పండే అలాగే పోచమ్మ అమ్మవారి దేవాలయంలో మహాలక్ష్మి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. ఈ సందర్భంగా పంతులు వేణు శర్మ ప్రత్యేక అలంకరణతో అమ్మవారిని అలంకరించి పూజా నైవిద్యాల సమర్పించారు.



# గోపూజలో కుటుంబ సభ్యులతో మాగంటి

**జనస్వరం, హైదరాబాద్ :** శనివారం, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ దసర నవరాత్రుల లో భాగంగా 3వ రోజు అనపూర్ణ దేవి అవతారం దర్శనం కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు, అలాగే కుటుంబ సమేతంగా వేద పండితులతో శ్రీచక్ర, అర్చన, పర్వాక మాల, మహామంత్ర, చండిహావనం నిర్వహించారు ఈ సందర్భంగా గోపూజ లో పాల్గొనడం జరిగింది.



# మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు నిర్లక్షం చేస్తున్న ప్రభుత్వం : జగన్ మోహన్

**నిర్మల్ అక్టోబర్ 5 జనస్వరం :** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందర మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు జీతంతో పాటు పిఎఫ్,ఈఎస్ఐ సమస్యలు కోసం నిరసన చేస్తున్నారు.ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ జగన్ మోహన్ సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... నిర్మల్ మున్సిపల్ కార్మికులుగా సానిటరీ విభాగంలో 190 కొత్త లేబర్స్ 45, 15 మంది డ్రైవర్స్ కలిసి పట్టణంలోని వివిధ కాలనీలో సానిటరీ మంచి నీరు సరఫరా రోజూ వారి పనులు చేస్తున్నప్పటికీ జీతాలు రాకపోవడంతో కార్యాలయం ముందు ఐదు రోజులు పాటు నిరసన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.ఒప్పంద కార్మికులకు 4 నెలల వేతనం, ఔట్ సోర్సింగ్ కార్మికులకు రెండునెలల వేతనం మూడు నెలల ఏరియర్స్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో కార్మికులు నిరసన చేసే పరిస్థితి వచ్చేందుకు సిగ్గు చేటు అని ప్రభుత్వం పై విమర్శలు చేశారు.దసరా దీపావళి పండుగలు రావడంతో పండుగ చేయలేని దుస్థితి ఏర్పాటుతుందని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా మహిళ కన్వీనర్ ఎస్కేలక్ష్మి. యాదవ్, నాయకులు పులి శ్రీనివాస్, బ్యాగరి ఈశ్వర్, గైక్వాడ్, జై శ్రీ, పత్రి తిరుమల, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు..



# చెస్ టోర్నమెంట్లో ఎస్ఆర్డిసి విద్యర్థులకు ప్రథమ స్థానం

**నంద్యాల అక్టోబర్ 5 జనస్వరం :** రాయలసీమ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజియేట్ చెస్ టోర్నమెంట్ ను కర్నూల్ నందు గల సాయి కృష్ణ డిగ్రీ కళాశాల లో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంటులో 10 టీం లు పాల్గొనడం జరిగింది. ఆ పది టీం లలో శ్రీ రామక్రిష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ స్థానం రావడం జరిగింది అని కళాశాల చైర్మన్ డాక్టర్ జి.రామక్రిష్ణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భముగా ఆ టోర్నమెంట్ లో పాల్గొన్న హర్ష శ్రీ , ఆసియా ,రుక్సాన మరియు వినీత లను కళాశాల చైర్మన్ కళాశాలలో శనివారం అభినందిచడం జరిగింది. భవిష్యత్తులో వీరు వివిధరకాల పోటీలలో పాల్గొని మరిన్ని పథకాలు సాధించాలని తెలిపారు. క్రీడ లలో పాల్గొనే తమ కళాశాల విద్యార్థులకు అవసరమైన అవకాశములను మరియు తోడ్పాటు ను అందించడం జరుగుతుందన్నారు.పది టీములు పాల్గోనగ రామక్రిష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం సంపాదించారని, ఈ అవార్డు యూనివర్సిటీ కాంపస్ కు రావడం జరిగినది అని కళాశాల డైరెక్టర్ హేమంతరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జి.విజయకుమారి లు తెలిపారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ కేబీవీ సుబ్బయ్య అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది. మొదటి బహుమతి సాధించిన విద్యార్థుల ను అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందిచడం జరిగినది మరియు ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులకు కళాశాల తరుపున సన్మానం చేయడం జరిగినది.



## అంధులకు చూపు ఇచ్చే నేత్రదానం మహా పుణ్యకార్యం



**పులివెందుల అక్టోబర్ 5 (జనస్వరం) :** అంధులకు చూపు ఇచ్చే నేత్రదాన కార్యక్రమం మహా పుణ్యకార్యం అని పులివెందుల జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముదివేటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణానికి సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి చెల్లెలు గోకనపల్లి తులసీదేవి ఈ మధ్య కాలంలో మరణించడంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో ఆమె కళ్ళను దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఛాంబర్ నందు సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి కి మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా జ్ఞాపిక అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహ రెడ్డి,ప్రొద్దుటూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాది రామ్ మోహన్, సేవాసమితి ప్రధాన కార్యదర్శి హేమలత,నేత్రసేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు రాజా, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చేయూత



**దెందులూరు, అక్టోబర్ 5 (జనస్వరం) :** వృద్ధులకు చేసే సేవ, దేవుని సేవ తో సమానమని జోగన్నపాలెం కరుణా మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ చిన్న విజయ్ మోహన్ పాల్ అన్నారు.శనివారం వృద్ధురాశ్రమంలో రెవరెండ్ చిన్న విజయ మోహన్పాల్ మాట్లాడుతూ గిరిజన గ్రామ శివారు ప్రాంతాల్లో ఉన్న ఆదరణ కోల్పోయిన వృద్ధులకు తమ కరుణాశ్రమం సేవలందిస్తుందన్నారు. వృద్ధాప్యంలో ఉన్న ఆధారం లేని వృద్ధులను సమాజంలో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందన్నారు.

## నల్లమాడ నూతన ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**నల్లమాడ, అక్టోబర్ 05 జనస్వరం :** సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం నల్లమాడ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దాదా పీరాని తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదగా పూర్వకంగా కలిసి ఆయనకి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,డైరెక్టర్ ఎన్ నరసింహులు, గందోడు శ్రీరాములు, పులి రమణ, మహేందర్ నాయక్, పల్లపు శ్రీరాములు, మణి కుమారి, అబ్బాస్ ఖాన్, డి అరవింద్ బాబు, కేబి మంజునాథ్ రెడ్డి, హనుమంత రెడ్డి, ఎస్ కేశవరెడ్డి,కే శ్రీనాథ్,మహబూబ్బాషా, నరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ జోలికి వస్తే సహించేది లేదు కార్మిక సంఘాలు



**ఏలూరు, అక్టోబర్ 5 (జనస్వరం) :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని స్టీల్ ప్లాంట్ జోలికొస్తే ఏ ప్రభుత్వానికి అయినా అవి ఆఖరి రోజులని భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ,బిజెపి నాయకులు స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయుము ఉద్యోగుల భద్రత తొలి ప్రాధాన్యత అని కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. స్టీల్ ప్లాంట్ జోలికి వచ్చిన ఏ ప్రభుత్వం అయినా భవిష్యత్తులో గుర్తుండిపోయేలా గుణపాఠం చెబుతామని ఆయన తెలియజేశారు.

## జగ్గంపేట ఎంపిడిఓగా చంద్రశేఖర్



**జగ్గంపేట అక్టోబర్ 5 (జనస్వరం) :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏ వి ఎస్ చంద్రశేఖర్ శనివారం భాద్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఓగా పనిచేసిన వసంత్ కుమార్ శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కాకినాడ రూరల్ ఎంపిడిఓ కార్యాలయంలో ఏఓ గా పనిచేసిన చంద్ర శేఖర్ ఇక్కడకు ఏఓ గా బదిలీపై వచ్చి ఇంచార్జి ఎంపిడిఓగా భాద్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపిపి అత్తులూరి నాగబాబు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది కలిసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు ను చంద్రశేఖర్ కలిశారు.

## వైల్డ్ లైఫ్ వీక్ సందర్బంగా డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు



**యలమంచిలి, అక్టోబర్ 5 జనస్వరం :** వైల్డ్ లైఫ్ వీక్ సందర్బం గా శనివారం యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు క్విజ్ పోటీలను యలమంచిలి అటవీ రేంజ్ అధికారి జి. అనిల్ కుమార్ సమక్షంలో నిర్వహించడడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా మొదటి బహుమతి, రెండవ బహుమతి పొందిన విద్యార్థులు లకు మెరిట్ సర్టిఫికేట్, బహుమతి లను ప్రదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి చంద్ర శేఖర్, డాక్టర్. ఎ. అర్జున అప్పారావ్ (హెచ్ ఓ డి జువాలజీ డిపార్ట్మెంట్), డాక్టర్. కె. సుజాత,(జువాలజీ), యలమంచిలి ఫారెస్ట్ సెక్షన్ అధికారి బి.వి. రమణ, షైక్ సుకూర్ బీట్ స్టాఫ్ వేణుకుమారి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా తెచ్చేది ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనే

**దెందులూరు, అక్టోబర్ 5 (జనస్వరం) :** దెందులూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ వింత సంజీవరెడ్డి, ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు అన్నారు. శనివారం దెందులూరు నియోజకవర్గం లోని మండూరు దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దెందులూరు నియోజకవర్గం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆలపాటి నరసింహమూర్తి అధ్యక్షతన దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి కూటమి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ తరఫున నిత్యం పోరాటం చేస్తూ ప్రజలందరికీ అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తూనే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చేది ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ నే అని అలాంటి పార్టీని ఇటు రాష్ట్రంలోనూ అటు కేంద్రంలోనూ గెలిపించుకునే బాధ్యత మనందరి పైన ఉన్నదని,రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే ఏకైక లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నేత ఆలపాటి చౌదరి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం నిర్వహించిన చింతా శివారెడ్డి కుటుంబీకులు

**అమడగూరు, అక్టోబర్ 05, జనస్వరం :** అమడగూరు మండలంలోని తుమ్మల కొండ వెంకటేశ్వర స్వామి తిరుమల అమావాస్య ఒక్కపొద్దులు సందర్భంగా మొదటి శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు చింతాశివారెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో భోజన సౌకర్యం మరియు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చింతా శరత్ కుమార్ రెడ్డి,గోపిసెట్టి శ్రీనివాసులు, రామచంద్ర, సరలమ్మ, అదిమూర్తి పూజారి రమణ, నరేష్ కుమార్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు సుందర్ రెడ్డి, తదితరుల పాల్గొన్నారు.



## రైతులకి న్యాయం చేయండి : కే ఇందాదుల్లాఖాన్



**కదిరి, అక్టోబర్ 05 జనస్వరం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేసింది. 1983లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ప్రతి రైతు ఒక ఎకరా పొలంలో 40 మూటల వేరు శెనగకాయలు పండించేవారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు హయాంలో రైతులు రోడ్ల పాలాయ్యారన్నారు.ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతులకు ఆదుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాకు దిగుతామని కిసాన్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే ఇందాదుల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి వెంటనే రైతులకి ఆదుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**ఏలూరు, అక్టోబర్ 5 (జనస్వరం) :** కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 8న విజయవాడలో జరుగుతున్న కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. శనివారం ఏలూరులోని జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో రైతు సంఘం, కౌలు రైతుల సంఘం నాయకులు కౌలు రైతుల రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిని కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చెప్పారు.కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8న ఉదయం 10 గంటలకు విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న కౌలు రైతుల రాష్ట్ర సదస్సుకు కౌలు రైతులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతుల పేరుతోనే ఈ క్రాప్ చేసి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వరికి ఎకరాకు రూ.25వేలు, వాణిజ్య పంటలకు పెట్టిన పెట్టుబడిని బట్టి రూ.60 వేల నుండి రూ.లక్ష రూపాయలు వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే రైతులు, కౌలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు, సాగుదారుల రుణాలను రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలను ఇవ్వాలన్నారు. పంటల బీమా వాస్తవ కౌలు రైతులకే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌలు రైతులు, రైతులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



**పెదకాకాని అక్టోబరు 5 (జనస్వరం) :** మండల కేంద్రమైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారి దేవస్దానములో దసరా నవరాత్రుల 3రోజు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించినారు. నవరాత్రులు పర్వదినములలో వివిధ ప్రత్యేక అలంకారములలో భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శినమిస్తారని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. శనివారము ఉభయదాతల ప్రత్యేక పూజలలో వల్లమరెడ్డి సాంబిరెడ్డి, రంగం భిక్షాలు, కనమర్లపూడి శ్రీకృష్ణమూర్తి, వీరిశెట్టి లక్ష్మీనారాయణ, కంకణాల గోపిశంకర్ కుటుంబ సభ్యులతో పూజలలో పాల్గొన్నారు. శనివారము సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా ఎ.కోదండరామయ్య, మంగళగిరి వారిచే భక్తిరంజని, అను ఆర్ట్స్ ఆకాడమీ, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యం, ఎ. ఆదినారాయణ, తెనాలి వారిచే శ్రీకృష్ణ తులాభారం పూర్తి నాటకం జరిగినవి.

## అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ మహోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి అక్టోబర్ 05, జనస్వరం :** తల్లిదండ్రి గురువు దైవం పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయుని వృత్తి అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కొనియాడారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పై విధంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కొనియాడారు.కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ మహోత్సవం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ నాగేష్ అధ్యక్షతన నిర్వహించారు.కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతుల్లో సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులకు శ్యాలువ కప్పి, పూల మొక్కలను అందించి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ వారికి సన్మానించారు. డీఎస్సీ ఉచిత కార్యక్రమంలో పాలు పంచుకున్న ఉపాధ్యాయులకు ఆయన అభినందించారు.22 సంవత్సరాలుగా పలు సేవా సమాజ సేవ అనుకునిగా నిలిచిన నాగేష్ కు ఎమ్మెల్యే అభినందించారు.భవిష్యత్తులో నాగేష్ చేస్తున్న కార్యక్రమాలకు అన్నిటికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత శిబిరాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. జలదాత, విద్యాదాత, ఉద్యోగ దాత కదిరి నియోజకవర్గ అభివృద్ధికి ముందడుగులో ఉన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ఉచిత డీఎస్సీ కోచింగ్ లో పాల్గొన్న ఉపాధ్యాయులు సన్మానించారు. ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 800 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వైద్య శిబిరానికి సహకరించిన వైదేహి వైద్యశాల యాజమాన్యానికి ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగప్ప,శంకర్, గంగయ్య,చెన్న కృష్ణ,ఓబుల్ రెడ్డి, డీఎస్సీ కోచింగ్ సిబ్బంది, శ్రీధర్ రెడ్డి, శ్రీధర్ బాబు, వెంకట రమేష్, పవన్ కుమార్, సునీల్ కుమార్, మనోహర్,రవి నాయక్, కదిరి నియోజక వర్గంలోని ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ లబ్ధిదారున్ని అభినందించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, అక్టోబర్ 5, జనస్వరం :** నేషనల్ లవ్ స్టాక్ మిషన్ లబ్ధిదారుడైన పి మంజునాథ్ అభినందించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం పుట్టపర్తి రూరల్ పరిధిలోని పై పల్లి పాండవ గొర్రెల పెంపక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ ఎల్ ఎమ్ ) లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు,జిల్లాలోని పాడు రైతులందరూ నేషనల్ లైవ్ స్టాక్ పథకం ద్వారా రైతులు ఆసక్తి చూపి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా పాడు రైతులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఎన్ ఎల్ ఎమ్ పథకం ఉపాధి కల్పన,వ్యవస్థాపకత అభివృద్ధి, ప్రతి జంతు ఉత్పాదకతను పెంచడం మరియు గొడుగు పథకం అభివృద్ధి కార్యక్రమం కింద మాంసం,మేక పాలు,గుడ్డు మరియు ఉన్ని ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.అదనపు ఉత్పత్తి దేశీయ డిమాండ్లను తీర్చిన తర్వాత ఎగుమతి ఆదాయానికి సహాయపడుతుంది.అసంఘటిత రంగంలో లభించే ఉత్పత్తులకు ముందుకు మరియు వెనుకకు అనుసంధానం చేయడానికి మరియు వ్యవస్థీకృత రంగానికి అనుసంధానం చేయడానికి వ్యవస్థాపకుడిని అభివృద్ధి చేయడం ఎన్ ఎల్ ఎమ్ పథకం యొక్క భావన తెలిపారు మిషన్ లక్ష్యాలు : ఎన్ ఎల్ ఎమ్ కింది లక్ష్యాలను సాధించాలని భావిస్తోంది: 1. చిన్న రూమినెంట్, పౌల్ట్రీ మరియు పిగ్గరీ సెక్టార్ & మేత సెక్టార్‌లో వ్యవస్థాపకత అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన. 2. జాతి అభివృద్ధి ద్వారా ప్రతి జంతు ఉత్పాదకత పెరుగుదల. 3. మాంసం, గుడ్డు, మేక పాలు, ఉన్ని మరియు మేత ఉత్పత్తి పెరుగుదల. 4. పశుగ్రాసం మరియు దాణా లభ్యతను పెంచడం ద్వారా డిమాండ్‌ని గణనీయంగా తగ్గించడం - పశుగ్రాస విత్తన సరఫరా గొలుసును బలోపేతం చేయడం మరియు ధృవీకరించబడిన పశుగ్రాస విత్తనాల లభ్యత ద్వారా. 5. డిమాండ్ సరఫరా అంతరాన్ని తగ్గించేందుకు పశుగ్రాస ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహించడం. 6. రైతులకు పశువుల బీమాతో సహా ప్రమాద నిర్వహణ చర్యలను ప్రోత్సహించడం. 7. పౌల్ట్రీ, గొర్రెలు, మేకలు, మేత మరియు పశుగ్రాసం వంటి ప్రాధాన్యతా రంగాలలో అనువర్తిత పరిశోధనను ప్రోత్సహించడం. 8. రైతులకు నాణ్యమైన పొడిగింపు సేవలను అందించడానికి పటిష్టమైన విస్తరణ యంత్రాల ద్వారా రాష్ట్ర కార్యకర్తలు మరియు పశువుల యజమానుల సామర్థ్యాన్ని పెంపొందించడం. 9. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి మరియు పశుసంపద రంగంలో ఉత్పత్తిని మెరుగుపరచడానికి నైపుణ్యం ఆధారిత శిక్షణ మరియు సాంకేతికతలను వ్యాప్తి చేయడం.ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారుడు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాది నిరుపేద రైతు కుటుంబం బిసి కులానికి చెందిన వాడిని సుమారు ఎకరం పొలంలో షెడ్లు నిర్మించుకుని కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా 2023 సంవత్సరం నందు లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయలు రుణం మేరకు 525 గొర్రెలు మరియు పొట్టేలు కొనుగోలు చేయడానికి 50 లక్షల రూపాయలు సబ్సిడీతో రుణం పొందానని,సుమారు నెలకి పదివేల రూపాయలు ఆదాయం పొందుతున్నానని లబ్ధిదారుడు జిల్లా కలెక్టర్ వివరించారు,కొత్తచెరువు, పుట్టపర్తికి,ధర్మవరం, బెంగళూరు,చెన్నై నగరాలకి, ఇక్కడి నుంచి పొట్టేలు రవాణా చేయుచున్నామని తెలిపారు, దగ్గర్లో కొత్తచెరువు, గోరంట్ల,సంతలలో మా పొట్టేలు విక్రయించడం జరుగుతూ ఉందని జిల్లా కలెక్టర్ కి వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ రూపంలో పశుగ్రాసం అందజేస్తున్నారని తెలిపారు,ఈ పరిశ్రమ ద్వారా నా దగ్గర ఐదు మందికి ఉపాధి దొరుకుతూ ఉందని లబ్ధిదారుడు కలెక్టర్ కి వివరించారు.పశువైద్యాధికారులు వారానికి మూడు పర్యాయాలు గొర్రెల పెంపక కేంద్రాన్ని తనిఖీ చేసి, గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, పశు వైద్యాధికారి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211
REGD NO :APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.

# జిల్లా విజన్ 2047కు సహకరించండి - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు జీకే వీధి అక్టోబర్ 05 జనస్వరం :** దేశం 2047 నాటికి ఎలా ఉండాలి అనే అంశంపై వికసిత్ భారత్ 2047 ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోందని, ఈ ప్రణాళికకు అనుగుణంగా, రాష్ట్ర విజన్ 2047 ప్రణాళికలు తయారు చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, అందులో భాగంగా జిల్లా స్థాయి ప్రణాళికను సిద్ధం చేయడానికి సూచనలు, సలహాలు అందించి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంపిక చేసిన ఆరోగ్యం, విద్యా నైపుణ్యం, సాంఘిక సంక్షేమం సురక్షిత జీవనం, సుస్థిరత-వాతావరణ సమతుల్యత, తయారీ రంగం-పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయం- ప్రకృతివ్యవసాయం, ఆర్థిక వ్యవస్థలో సమర్థవంతమైన వృద్ధి, పర్యాటకం-సంస్కృతి, మొదలగు రంగాలలో ఏటా 15శాతం అభివృద్ధి సాధించే దిశగా ప్రణాళికలు తయారు చేయుటకు తగు సూచనలు, సలహాలు, అభిప్రాయాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. వికసిత్ భారత్ -2047 గుర్చి దాని అమలు, ప్రణాళికలు, లాభాలు గుర్చి జిల్లా ప్రణాళిక అధికారి ఎస్ఎస్ఆర్కే పట్నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎంపి డా.తనూజా రాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో సికిల్సెల్ అనీమియా కేసులు ఎక్కువగా ఉన్నాయని, అందుకు తగ్గ రక్త నిల్వలు లేవని తెలియజేస్తూ రక్త సేకరణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అరకు శాశన సభ్యులు మాట్లాడుతూ, కొన్ని గిరిజన తెగలలో అధిక సంతానానికి ప్రాధాన్యత ఇస్తున్నందున ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందని కుటుంభ నియంత్రణపై అవగాహన కల్పించాలని కోరారు. గిరిజన ప్రాంత పిల్లలకు నూతన విద్యావిధానం కన్నా పాత విధానమే మేలని అభిప్రాయపడ్డారు. మత్స్యగుండం లో అడ్వంచర్ పార్కు, కోల్డ్ స్టోరేజ్ లు, పండిన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని, రహదారుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గిరిజన యువ ప్రగతి సంస్థ ప్రతినిధి డా. సింహాచలం మాట్లాడుతూ, ఉపాధి కల్పన, నైపున్యాభివృద్ధి, చిన్న పరిశ్రమల ఏర్పాటు, బ్యాంకు రుణాల ఇబ్బందులను వివరిస్తూ వాటిని ఎదుర్కొనేందుకు కొన్ని సూచనలు అందజేశారు. విసిఎఫ్ టాటా ట్రస్ట్ ప్రతినిధి డా. కె. అప్పలరాజు మాట్లాడుతూ రైతులకు అనుగుణంగా వ్యవసాయ నిపుణులు లేరని, రైతులకు తగు సాంకేతికత, ప్రకృతి వ్యవసాయం గుర్చి సలహాలు సూచనలు అందించాలని కోరారు. కొయ్యూరు ఎంపిపై రమేష్ బాబు మాట్లాడుతూ గిరిజనులలో చదువు లేనందున అవగాహన



లేమితో ఉన్నారని, వారికి అవగాహన కల్పించాలని, ఆరోగ్య రక్షణ చర్యలపై ఆశాలకు కూడా అవగాహన లేదని, ముందుగా వారికి తగు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రంపచోడవరం నుండి శాసనసభ్యురాలు శిరీషా దేవి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జిల్లా నుండి సయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, పలువురు జిల్లా అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల, రైతు సంఘాల, వర్తక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల సహకారం అవసరం : ఎం జె అభిషేక్ గౌడ్



**పాడేరు జీకే వీధి అక్టోబరు 5 జనస్వరం :** ఓటరు జాబితా సిద్ధం చేయడానికి రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్ స్పష్టం చేసారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా లో మార్పులు చేర్పులుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వ్యాలీ నియోజక వర్గంలో 97.68 శాతం, పాడేరు నియోజక వర్గంలో 96.63, రంపచోడవరం లో 98.21 శాతం ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు నివేదికల మేరకు డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగిస్తామన్నారు. ఓటరు రేషనలైజేషన్ ప్రక్రియ పక్కాగా జరుగుతోందన్నారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణకు నోడల్ అధికారిని నియమిస్తామన్నారు.18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫారం 6- 861, ఫారం 7-853, ఫారం 8 - 786 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్. ఓ. బి. పద్మాపతి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సానాయి గంగరాజు, వైసిపి వి.రాంబాబు, సిపి ఐ ఎం వి.హెచ్ దాస్, కాంగ్రెస్ వి. కృష్ణారావు, టిడిపి ప్రతినిధి వి. జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మనం సేవా సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం

## అతిపిన్న వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకులకు సత్కారం




**చింతపల్లి అక్టోబర్ 05 జనస్వరం :** అతి పిన్న వయసులోనే సమాజం పట్ల బాధ్యతతో మనం సేవా సొసైటీని స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకులకు మండలంలోని ప్రముఖులు ఘనంగా సత్కరించారు. శనివారం నాడు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మనం సేవా సొసైటీ వ్యవస్థాపకులు పెదిరెడ్ల గౌతం నరేంద్ర మహర్షి సొసైటీ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, చింతపల్లి ఎస్ఐ అరుణ్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం సేవా సొసైటీ సేవలను కొనియాడారు. అతి తక్కువ కాలంలో మనం సేవా సొసైటీని స్థాపించి మండలంలోని పలు ప్రాంతాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సొసైటీ వ్యవస్థాపకులు పెదిరెడ్ల గౌతమ్ నరేంద్ర మహర్షిను అభినందించారు. చిన్నతనం నుంచే సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ సామాజిక సేవే లక్ష్యంగా అనేకమంది నిరుపేదలకు వివిధ రూపాలలో తమ వంతు సహాయం అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. యువత విద్యతో పాటు సమాజ సేవలో భాగస్వాములై ప్రజలకు సేవ చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. నేటి యువతకు మనం సేవా సొసైటీ చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. యువతి యువకులు సభ్య సమాజంలో తమ తల్లిదండ్రులు గర్వించే విధంగా మెలగాలని, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కానీ కొంతమంది యువత చెడు వ్యసనాలకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి తల్లిదండ్రుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. నేటి సమాజంలో ఇతరులకు సేవ చేసే గుణం కొంతమందికే ఉంటుందని అందులో మొదటి వరుసలో నిలిచేది మనం సేవా సొసైటీ వ్యవస్థాపకులు గౌతమ్ నరేంద్ర మహర్షి, సొసైటీ సభ్యులేనని కొనియాడారు. ఒక్కరితో ప్రారంభమైన మనం సేవా సొసైటీ నేడు దేశవ్యాప్తంగానే కాక ఇతర దేశాలలోనే సభ్యులుగా పలువురు చేరడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాబోయే రోజులలో సొసైటీ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, మరెంతోమందికి సహాయపడాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపకులు గౌతమ్ నరేంద్ర మహర్షికి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు), చేయూత వారియర్స్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దూనబోయిన రమణ, వర్తక సంఘం అధ్యక్ష కార్యదర్శులు, జోగేశ్వరరావు, బేతాళుడు, పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాస్, ఉపాధ్యాయుడు కే పోతురాజు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.





## దుప్పులవాడలో గ్రామ సభ



**సీలేరు 5 అక్టోబర్ జనస్వరం :** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం దుప్పులవాడ గ్రామంలో శనివారం దుప్పులవాడ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి కె కుమారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు పాల్గొని వారి వారి శాఖలపై నివేదికలను సభకు తెలియజేశారు. గ్రామ సభలో పాల్గొన్న సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు కే జోజి బాబు హెల్త్ సూపర్వైజర్ త్రినాథ్ గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలపై నివేదికను ప్రజలకు తెలియపరిచారు. వైద్య ఆరోగ్య సేవలపై ప్రజా ప్రతినిధులు ప్రజలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు దుప్పులవాడ సచివాలయం సిబ్బంది సచివాలయం పరిధిలో ఉన్న 32 గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ని కలిసిన ప్రగడ నాగేశ్వరరావు



**యలమంచిలి అక్టోబర్ 5 జనస్వరం :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మరియు ఆర్టిజిఎస్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, ఈ బేటిలో నియోజవర్గ సమస్యలను, తెలుగుదేశం పార్టీ బలోపేతం కొరకు చేయవలసిన చర్యలను లోకేష్ గారితో చర్చించారు.

## గిరిజనుడిపై గుర్తుతెలియని దుండగులు దాడి



**చింతపల్లి అక్టోబర్ 05 జనస్వరం :** ఒరిస్సా ప్రాంతానికి తన చెల్లి ఇంటికి చుట్టం చూపుగా వెళ్లిన ఆంధ్ర మన్యం ప్రాంతానికి చెందిన వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన ఒరిస్సా రాష్ట్రంలోని చిత్రకొండ మండలంలో చోటుచేసుకుంది. భార్య కొర్ర రమణమ్మ అందించిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్, అల్లూరి జిల్లా, చింతపల్లి మండలం చెరువూరు గ్రామానికి చెందిన కొర్ర రవి (26) శుక్రవారం నాడు ఒరిస్సా లోని చిత్రకొండ మండలం పరిధిలోని డోలియం గ్రామంలో నివాసం ఉన్న తన చెల్లిలి యోగక్షేమాలు చూసేందుకు చుట్టం చూపుగా వెళ్ళాడు. కాగా అదే రోజు జనతాబై వారపు సంతలో నిత్యవసర సరుకులు తీసుకుని తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని దుండగులు బాణందూళి గ్రామ సమీపంలో కత్తితో రవిపై గుర్తుతెలియని వ్యక్తులు మెడ, చెయ్యిపై తీవ్రంగా దాడి చేయడంతో రవి అక్కడికక్కడే సొమ్మసిల్లి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని, ఆ రహదారి గుండా వెళ్లే కొంతమంది ప్రయాణికులు తమకు సమాచారం అందించారని తెలిపింది. ఈ విషయం తెలిసిన వెంటనే తాను తన కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియజేసి వారితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని హుటాహుటీన చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆమె పేర్కొంది. ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం వైద్య సిబ్బంది పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారని, తన భర్త పై దాడి చేసిన వారిని పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వారం రోజులలోనే అత్యా నేరాన్ని చేదించిన పోలీసులు

* **కులం పేరుతో దూషించాడని మద్యం మత్తులో హత్య**
* **హత్యకు సంబంధించిన రాజమండ్రికి చెందిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్**
* **కేసు చేదనలో ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసలు**

**చింతపల్లి అక్టోబర్ 05 జనస్వరం :** సెప్టెంబర్ 29వ తేదీన మండలంలోని పెదబరడ పంచాయతీ చింతూరు గ్రామ సమీపంలోని టేకు తోటలో అనుమానస్పదంగా గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన చింతపల్లి పోలీసులు, కేవలం వారం రోజులలోనే ఆ కేసును చేదించారు. దానికి సంబంధించిన వివరాలను శనివారం నాడు చింతపల్లి పోలీస్ స్టేషన్ లో సీఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్ లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 29న రాజమండ్రి ప్రాంతానికి చెందిన దొడ్డి రాజా అర్జున్ (50) మండలంలోని చింతలూరు లోతుగడ్డ జంక్షన్ గ్రామాల సమీపంలోని టేకు తోటలో హత్యకు గురైనట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు. ఘటనా స్థలంలో హత్యకు గురికాబడిన వ్యక్తి వద్ద ఓ విజిటింగ్ కార్డును గుర్తించామని, దాని ఆధారంగా దర్యాప్తు చేయగా నిందితులు రాజమండ్రి వాసులుగా తెలిసిందన్నారు. తమ పోలీస్ సిబ్బంది చాక చక్యంగా వ్యవహరించడంతో నిందితులైన ఇమ్మడి వెంకటేశ్వర్లు, పుష్ప రాజ్ అలియాస్ కుసుమరాజు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగలిగామని తెలిపారు. వారిని విచారించగా గత నెల 25వ తేదీన రాజమండ్రి నుంచి మండలంలోని పెదబరడ పంచాయతీ పరిధిలోని చింతలూరు గ్రామానికి మృతిచెందిన రాజా అర్జున్ లతో కలిసి సదరు ఇద్దరు వ్యక్తులు వడ్రంగి పని చేసుకునేందుకు చింతలూరు గ్రామానికి చెందిన కొర్ర బాబురావు వద్దకు వచ్చారని, కానీ బాబురావు అందుబాటులో లేకపోవడంతో వారు అదే గ్రామంలో ఆరోజు ఉండాల్సి వచ్చిందన్నారు. ఈ క్రమంలో ఆ ముగ్గురు వ్యక్తులు మద్యం తెచ్చుకుని గ్రామానికి సమీపంలో ఉన్న టేకు తోటలో తాగేందుకు వెళ్లారని అన్నారు. కాగా నిందితుల్లో ఒకరైన పుష్ప రాజ్ అనే వ్యక్తి దళితుడు కావడంతో రాజా అర్జున్ అనునిత్యం దళితుడు అంటూ దుర్భాసలాడాడని దానికి ఆగ్రహించిన పుష్ప రాజ్, వెంకటేష్ తో కలిసి ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించడమే కాకుండా రాజా అర్జున్ కు అధికమద్యాన్ని ఇచ్చి రాయితో తలపై



కొట్టి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. రాజా అర్జున్ కు భార్య పిల్లలు ఉన్నారన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని, హత్యకు పాల్పడిన వ్యక్తులను వారం రోజులలో పట్టుకోవడం జరిగిందని, దీనిపై జిల్లా ఎస్పీ కేసు చేద నలో కృషిచేసిన తమను, తమ సిబ్బందిని అభినందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు, తాతయ్యలు, ధనుంజయ్, కానిస్టేబుల్ నీలకంఠం, చిన్ని కృష్ణ, హోంగార్డు ఎస్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మారిటైమ్ బోర్డు చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సుందరపు విజయ్



**యలమంచిలి, అక్టోబర్ 5 జనస్వరం :** విజయవాడ సచివాలయంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గంలో మారిటైమ్ బోర్డు ద్వారా పెట్టుబడులు, నియోజవర్గ అభివృద్ధిపై చర్చించడం జరిగిందని తెలిపారు.

## ఉచిత ఇసుక హామీ నెరవేర్చాలి భవన నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవాలి - సిపిఎం పార్టీ

**యలమంచిలి, అక్టోబర్ 5 జనస్వరం :** ఇసుకను ఉచితంగా సరఫరా చేసి ఉచిత ఇసుక హామీనే నెరవేర్చాలని, మేము 1214 రద్దుచేసి సంక్షేమ బోర్డు నుండి పథకాలు అమలు చేయాలని, భవన నిర్మాణ రంగ కార్మికులకు ఉపాధి చూపి నిర్మాణ రంగాను బలపరచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో యలమంచిలి పాత ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించి ఎలక్షన్ డిటి కే వాలేశ్వరరావుకి సిపిఎం జిల్లా నాయకులు కే. అప్పారావు, ఆర్.రాము, సిహెచ్. శివాజీ లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 35 లక్షలు అనకాపల్లి జిల్లాలో లక్ష 50 వేల మంది వరకు భవన నిర్మాణరంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి భవన నిర్మాణరంగం ఇప్పుడు కుంటుపడే పరిస్థితిలో ఉందని ఇసుక అందుబాటులో లేకపోవడం వలన పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి టన్ను 1070 రూపాయలు ఉండేది నేడు టన్ను ఇసుక 2000 నుండి 2300 వరకు అక్రమ మార్గంలో అమ్ముతున్నారని సిమెంట్ బస్తా ధర 370 ఉంటే ఇసుక బస్తా ధర 300 నుండి 350 వరకు ఉందని అంటే సుమారు సిమెంట్ తో ఇసుక ధర దరిదాపుల్లోకి వచ్చేసింది ఇలాంటి పరిస్థితిలో ప్రజలు నిర్మాణాలు చేపట్టలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువలన భవన నిర్మాణ కార్మికులు పని లేక ఆకలితో అలమటిస్తున్నారని గబ్బడ ఇసుక రీచ్ లో సుమారు 40,000 మెట్రిక్ టన్నులు ఇసుక నిల్వలపై విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. 2019 మునుపు కార్మిక సంక్షేమ బోర్డు నుండి అనేక పథకాలు కార్మికులకు వచ్చేవని కానీ గత ప్రభుత్వం 1214 మెమో ఇచ్చి ఆ పథకాలు ఇవ్వలేదని కూటమీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 1214 మెమోను రద్దు చేస్తానని మాట ఇచ్చారని ఆ మాట నిలబెట్టుకోవాలని చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు లక్ష్మణ్, గణేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత - ఎమ్మెల్యే పరుపుల సత్యప్రభ



**ప్రతిపాడు, అక్టోబర్ 5 (జనస్వరం) :** వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యతని విద్యార్థులు వాటి జీవన వైవిధ్యం పై అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరుపుల సత్య ప్రభ రాజా అన్నారు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలలో భాగంగా ఈరోజు ప్రత్తిపాడు మినర్వా కాలేజీ లో ఏర్పాటు చేసిన "వన్యప్రాణుల సంరక్షణ - మనందరి బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వన్య ప్రాణుల అటవీ సంరక్షణ మనందరి బాధ్యత అని, జీవ వైవిధ్యం ఆవశ్యకత గురించి అందరూ తెలుసుకోవాలని ముఖ్యంగా విద్యార్థులు వన్యప్రాణుల అటవీ సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత" అనే అంశం పై విద్యా ర్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ పట్టివేత... ఒక వ్యక్తి పై కేసు నమోదు

**కిర్లంపూడి, అక్టోబర్ 5 (జనస్వరం) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు కీర్లంపూడి ఎస్సై G.సతీష్ కు సమాచారం రావడంతో శనివారం ఎస్ఐ సతీష్ తన సిబ్బందితో గెద్దనాపల్లి సెంటర్ లో తనిఖీలు చేపట్టారు. అతని దగ్గర 20 క్వాటర్ మద్యం బాటిల్ లభ్యం కావడంతో వాటిని పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు. సదరు అమ్ముతున్న వ్యక్తినిఅదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు..



# సమాజ సేవలో దూసుకుపోతున్న కంది రవిశంకర్

* స్వయంకృషితో ఎదిగి, నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచి
* సినీ రంగంలో మెగాస్టార్ చిరంజీవి, రాజకీయరంగంలో కంది రవిశంకర్
* సామాజిక సేవా కార్యక్రమా ల లోనూ ఒకే తీరు.
* ప్రజాసేవ చేసేందుకే రాజకీ యాల్లోకి
* ఆదరిస్తూ అక్కున చేర్చుకుం టున్న ప్రజలు
* సేవా భావం ఉంటే కాదు.., లక్ష్యం నెరవేరాలంట
* రాజకీయ వ్యూహాలు పన్నాల్సిందే..
* అటు మెగాస్టార్, పవన్ కళ్యాణ్ లు, ఇటు రవిశంకర్ లు, ఒంగోలు తో అవినాభావ సంబంధం ఉన్నవారే

**ఒంగోలు(చీరాల), అక్టోబర్ 05, జనస్వరం :** స్వయం కృషి, పట్టుదలతో, ఎన్నో కష్టాలను అధిగమించి, ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమలాగా కష్ట పడే వారికి చేయూతను అందిస్తూ, తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఇంతింతై.., వటుడింతై.., అన్న చందాన ఎంతో ఎత్తుకు ఎదిగి, ఆదర్శంగా నిలిచిన వ్యక్తులు అరుదుగా ఉంటారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, కింది స్థాయి నుండి ఉన్నత స్థాయికి సైతం ఎదగవచ్చని, సినీ రంగంలో అంచెలంచెలుగా మెగాస్టార్ స్థాయికి ఎదిగి, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అత్యున్నత స్థాయికి చేరుకుని, పద్మభూషణ్ గా, పద్మ విభూషణ్ గా కేంద్ర ప్రభుత్వ గౌరవం పొందిన మెగాస్టార్ చిరంజీవి, స్వయం కృషితో ఎదిగారన్నది జగమెరిగిన సత్యం. అదే కోవకు చెందిన మరో ఆదర్శనీయమైన వ్యక్తి, జనసేన పార్టీ నేత కంది రవి శంకర్ అనడంలో ఏమాత్రం అతి శయోక్తి లేదు.




**- అటు మెగా స్టార్, ఇటు రవి శంకర్ ఒంగోలు తో సంబంధం ఉన్న వారే**

స్వయంకృషితో ఎదిగిన మెగా స్టార్ చిరంజీవి సైతం, ఒంగోలులో నివాసం ఉన్నవారే. అదే ఒంగోలు నుండి, స్వయంకృషితో ప్రముఖ వ్యాపార వేత్తగా, ఉన్నత స్థాయికి ఎదిగిన మరో వ్యక్తి కంది రవిశంకర్ కావడం గమనార్హం. అలాగే ఒంగోలు ఒంగోలు ఆవినాభావ సంబంధం ఉన్న, మెగాస్టార్ సోదరుడు కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో చేరి, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి, తన వంతుగా కంది రవి శంకర్ చేస్తున్న కృషి అభి నందనీయం.

**- లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు**

కంది రవిశంకర్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు లెక్క బెట్టడం సాధ్యం కానే కాదు. ఆలయాలు, చర్చిలు, మసీదుల



నిర్మాణానికి, గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు, ముస్లింల ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు గుప్త దానాలు, తుఫాను బాధితులకు చేయూతనందించటం, విపత్తు సమయాల్లోనూ, కరోనా కష్ట కాలంలోనూ, అటు ప్రజలకు, ఇటు పాత్రికేయులకు అందించిన చేయూతను, ఎవ్వరూ ఎన్న టికీ మరువలేరు.

**- ప్రజాసేవే పరమావధిగా రాజ కీయాల్లోకి..**

పార్టీలకతీతంగా, రాజకీయాలతో సంబంధం లేకుండా, లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అధికారం ఉంటే, మరింత మెరుగైన సేవలు అందించవచ్చనే సదుద్దేశ్యంతో, రాజకీయ రంగ ప్రవేశం చేశారు. రాజకీయాల్లోకి, పదవుల్లోకి రాకముందే లెక్కలేనన్ని సేవా కార్యక్రమాలను, రవి శంకర్ నిర్వహించడం గమనార్హం. కేవలం ప్రజాసేవయే పరమావధిగా, రాజకీయాల్లోకి వచ్చిన ఆయన రాకను, అంద రూ మనః స్ఫూర్తిగా స్వాగతించారు.

**- ఆదరించి అక్కున చేర్చుకుం టున్న ప్రజలు**

లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, తన వ్యాపార సంస్థల ద్వారా, వేలాది మందికి ఉపాధి కల్పి స్తూ, ప్రజల కష్టనష్టాలను ఎప్ప టికప్పుడు తెలుసుకుని, వారికి అండగా ఉంటున్న, కందిరవి శంకర్ లాంటి వారు ప్రజా ప్రతినిధులు అయితే, ప్రజలకు మ రింత మంచి జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ప్రజలు, రవి శంకర్ ను ఎంతో ఆదరిస్తూ, అక్కున చేర్చుకుంటున్నారు. జనసేన పార్టీలోకి ఇంకా ముందు వచ్చి ఉంటే బా గుం డే ది కదా.!, జనసేన పార్టీ తరపున, ఖ చ్చి తం గా ఎక్కడో ఓ చోట కంది రవిశంకర్ ఎమ్మెల్యేగా గెలిచి, అసెంబ్లీలో అడుగు పెట్టేవారు కదా.., అని అభిమానులు అనుకుంటున్నారు. రవిశంకర్ జనసేన పార్టీలో చేరిన తర్వాత, రోజు రోజుకు జనసేన పార్టీలోకి చేరే వారి సంఖ్య, పెరుగుతూ ఉండటమే దీనికి నిదర్శనం.



**- సామాజిక సేవాగుణం ఉంటే సరిపోదు..,లక్ష్యం నెరవేరాలం టే రాజకీయ వ్యూహాలు పన్నాల్సిందే.**

ప్రజా ప్రతినిధిగా విజయం సాధించాలంటే, సేవా భావం ఉంటే సరిపోదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో.., రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలు పన్నాల్సిందే. ప్రజా సేవ చేయాలనే మంచి లక్ష్యం ఉన్నా, రాజకీయ ఎత్తుగడలు, రాజకీయ వ్యూహాల అమలు తెలిసి ఉం డాల్సిందే. అప్పుడుగాని గెలవడం సాధ్యం కాదనేది, గుర్తు పెట్టుకుని ముందుకు సాగితే విజయం తథ్యం. రవి శంకర్ తన లక్ష్యాన్ని చేరాలని మన స్ఫూర్తిగా కోరుకుందాం.

## జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయుల ఉచిత డిఎస్‌సి కోచింగ్

**నంద్యాల అక్టోబర్ 5 జనస్వరం :** నంద్యాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఖ్యాతి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి సహకారం మరియు ఏపీ పి ఈ టీ , ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వబడును. స్టేట్ బ్యాంక్ కాలనీలో ఉన్న రామకృష్ణ రెడ్డి పీజీ కాలేజీ నందు వ్యాయమ ఉపాధ్యాయులకు ఉచిత డి ఎస్ సి కోచింంగ్ ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి, ఖ్యాతి స్టడీ సర్కిల్ నిర్వాహకులు డాక్టర్ కళ్యాణకుమార్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవికుమార్ లు తెలిపారు. నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయుల కోసం, ప్రైవేట్ పాఠశాలలలో మరియు కేజీబీవీ , మోడల్ స్కూల్స్ నందు పనిచేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయుల కోసం ఉచితంగా ఎలాంటి ఫీజు లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేసారు. రెండు తెలుగు రాష్ట్రాలనుండి దాదాపు నాలుగు వందల మంది ఈ కోచింగ్ వస్తున్నట్లు తెలియజేసారు. సెలవులలో ఈ మంచి కార్యక్రమాన్ని అందరూ



వినియోగించుకోవాలని డి ఎస్ సి విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని వారు సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి నాన్ లోకల్ నుంచి వచ్చే 150 మంది అబ్బాయిలకు నూరు మంది అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి మరియు సెమినార్హాలను ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు.ఈ ఉచిత డిస్సీ కోచింగ్ సెంటర్ 7వ తేదీ నుండి 13 తేదీ వరకు జరుగుతుంది అని నిర్వాహకులు తెలియజేసారు.

## పర్యావరణ పరిరక్షణకు భానుచంద్రమూర్తి తపన ప్రశంసనీయం : మద్దులూరి గౌరీ అమర్నాథ్

**చీరాల, అక్టోబర్ 05, జనస్వరం :** పర్యావరణ పరిరక్షణకు, ఉపాధ్యాయులు పవని భాను చంద్ర మూర్తి తపన ప్రశంసనీయమని, ఆయన కృషి స్ఫూర్తిదాయకమని, ఆర్కే ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధి, టిడిపి యువ నేత మద్దులూరి గౌరీ అమర్నాథ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణకై, ప్లాస్టిక్ ను నిషేధించి, గుడ్డసంచులే వాడాలని, సొంత ఖర్చుతో భాను మాస్టార్ తయారుచేయించిన క్లాత్ బ్యాగ్స్ ను, జాతీయ స్థాయి ప్రముఖులు, ప్రతినిధులతో కలిసి, అమర్నాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, ఉపాధ్యాయునిగా పర్యావరణ పరిరక్షణకై పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులను చైతన్య పరచడమే కాకుండా, సొంత ఖర్చుతో క్లాత్ బ్యాగ్స్ ను పంపిణీ చేయడం, ప్రశంస నీయఅంశమే కాకుండా, పర్యా వరణ పరిరక్షణ కోరే ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, భాను మాస్టర్ ను అభినందించారు. కార్యక్రమంలో ముంబై బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్ శాస్త్ర వేత్త ఎస్. సాయి కృష్ణ, కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య, గీతా సంస్థ చైర్మన్ వలివేటి మురళీకృష్ణ, జాతీయస్థాయి ప్రముఖులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## జీతాల పెండింగ్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

**అశ్వాపురం అక్టోబర్ 5 జనస్వరం :** అశ్వాపురం మండలంలోని గత 4-5 నెలలుగా మిషన్ భగీరథ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడం విషయంపై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్వాపురం పర్యటనలో ఉన్న సందర్భంలో, మండల నాయకులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తక్షణమే జీతాలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మిషన్ భగీరథ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, బకాయి ఉన్న జీతాలను వీలైనంత త్వరగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.



## సబ్ రిజిస్టర్ కార్యాలయములో ప్రజలకు సేవలు అందించండి - ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అక్టోబర్ 5 జనస్వరం :** జిల్లా కేంద్రమైన నంద్యాలలోఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్నిరాష్ట్ర మైనారిటీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం ప్రారంభించారు. రాష్ట్ర అధికారిని సుజాత, సబ్ రిజిస్టర్ షేక్ అబ్దుల్ సత్తార్, ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. సుమారు 5 లక్షలు రూపాయలతో బ్రిటిష్ కాలం నాటి నిర్మాణంలో ఉండే భవనానికి పూర్తిగాఇలాంటి అవసరం లేకుండా ఉన్న భవనం. అన్ని హంగులను సమకూర్చేందుకు దాతల నుంచి నిధులను సేకరించి మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే శాఖలో సబ్ రిజిస్టర్ ఒక శాఖ అని, ప్రజలకు నిరంతరము సేవలనుంచే కార్యక్రమంలో ఉద్యోగస్తులు ఉండాలని సూచించారు. కార్యాలయంలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేసే ఉద్యోగులు సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ అభివృద్ధి సంక్షేమంగా పనిచేస్తున్నాడని పేర్కొన్నరు. వచ్చే ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. నాన్ జ్యుడీషియల్ స్టాంప్ లు కూడా ముఖ్యమంత్రి త్వరలో అందుబాటులోకి తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## అశ్వాపురంలో పలు సిసి రోడ్ల ప్రారంభం

**అశ్వాపురం అక్టోబర్ 5 జనస్వరం :** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అశ్వాపురం మండల పర్యటనలో భాగంగా 12.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పలు సిసి రోడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని తిరుమలగూడెంలో 6.25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా, గొల్లగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని గొల్లగూడెంలో 6.25 లక్షలతో నిర్మించిన మరో రెండు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే పాయం స్థానికులతో భేటీ అవుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజల కోరుకు అనుగుణంగా రోడ్ల నిర్మాణం చేపట్టినందుకు పాయం వెంకటేశ్వర్లు కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## బిక్షమయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

**అ శ్వా పు ర ం : అక్టోబర్ 5 జనస్వరం :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. బిక్షమయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, “మీరు ప్రజల నాయకులు, ఆ దేవుడు మిమ్మల్ని చల్లగా చూసుకుంటాడు. నాయకుడు అంటే మీలాగే ఉండాలి” అని అన్నారు. అనంతరం, ఓరుగంటి వారి ఇచ్చిన తేనేటి విందులో ఎమ్మెల్యే పాయం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అశ్వాపురం మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**హై ద రా బా ద్ , జనస్వరం:** యూసఫ్గూడా డివిజన్‌లోని శ్రీకృష్ణా నగర్, లక్ష్మీ నరసింహ నగర్ ప్రాంతాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను యూసఫ్గూడ కార్పొరేటర్ బండారి రాజ్ కుమార్ పటేల్ అందజేశారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం 14 లబ్ధిదారులకు రూ. 28,000 నుండి రూ. 60,000 వరకు ఆర్థిక సాయం అందించబడింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## జీతాల చెల్లింపుపై ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత

**అశ్వాపురం అక్టోబర్ 5 జనస్వరం :** అశ్వాపురం మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న వర్కర్లకు 3 నుండి 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ, పినపాక శాసనసభ్యుల పాయం వెంకటేశ్వర్లు కి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, మండల కార్మికులకు జీతాలు ఇంకా చెల్లించబడలేదు. ఈ సమస్యను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్వీకరించి, జిల్లా కలెక్టర్‌తో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనంగా, కార్మికులకు దసరా పండుగ సందర్భంగా రెండు జతల యూనిఫాంలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎడెల్లి శ్రీను, దారావత్ రాంబాబు, ఏఐటీయూసీ మండల నాయకులు ఈనపల్లి పవన్ సాయి, అక్కెనపల్లి నాగేంద్రబాబు, కొల్లు ఉప్పల్ రెడ్డి, దొడ్డ వెంకటేశ్వర్లు, సున్నం శ్రీను, దావూరి వెంకన్న, రాము, నరసింహారావు, మల్లూరు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసుల ఉపసంహరణకు మాజీ ఎమ్మెల్యే రేగా ఫిర్యాదు

**పినపాక అక్టోబర్ 5 జనస్వరం :** పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన అట్రాసిటీ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ నేతల ప్రోత్సాహంతో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై బలవంతంగా ఫిర్యాదులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ, “మా పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది” అని అన్నారు. గతంలో తమ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులపై, వారి కార్యకర్తలపై ఎలాంటి కేసులు పెట్టలేదని, వేధింపులకు గురిచేయలేదని గుర్తుచేశారు. జిల్లా ఎస్పీ ని కలిసి, బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను తక్షణమే ఉపసంహరించాలని కోరారు. జిల్లా ఎస్పీ స్పందిస్తూ, కేసులపై పూర్తిగా విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు పోశం నరసింహారావు, మణుగూరు మాజీ మండల పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, మణుగూరు మండల సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోరే భాస్కర్ రావు, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, కుంట లక్ష్మణ్, ఆవుల నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, దర్శనాల శ్రీనివాస్, నూకారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గన్నవరం నుంచి విదేశాలకు విమానాలు నడపడమే లక్ష్యం

* దుబాయ్, సింగపూర్, థాయ్‌లాండ్, శ్రీలంకలకు విమానసర్వీసులు తెచ్చేందుకు చర్యలు
* వచ్చే ఏడాది జూన్ నాటికి ఇంటర్నేషనల్ టెర్మినల్ పనులు పూర్తి చేయాలి
* వారణాసి, కొచ్చిన్, పూణే, కోల్‌కత్తాకు నూతన సర్వీసులు త్వరలో వస్తాయి.
* ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఏలూరు కెనాల్ పై వంతెన నిర్మించి, ఇతర సమస్యలను పరిష్కరించాలి
* ప్రతి వారం పనులపై రివ్యూ జరగాలి, ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
* ఎంపీ బాలశౌరి

**విజయవాడ, అక్టోబర్ 5 (జనస్వరం) :** గన్నవరం విమానాశ్రయం నుంచి విదేశాలకు విమాన సర్వీసులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ బాలశౌరి తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో శనివారం జరిగిన ఎయిర్‌పోర్టు అడ్వైసరీ కమిటీ సమావేశంలో అడ్వైసరీ కమిటీ ఛైర్మన్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పాల్గొని విమానాశ్రయంలో జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం అడ్వైసరీ కమిటీ ఛైర్మన్, ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ.. నూతనంగా నిర్మితం అవుతున్న టెర్మినల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. పనుల పురోగతిలో జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని ఎంపీ బాలశౌరి ఆదేశించారు. దీంతోపాటు ఎయిర్‌పోర్టులో ఉన్న ఇతర సమస్యలపై చర్చించారు. గన్నవరం విమానాశ్రయం పరిధిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులు త్వరితగతిన విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ బాలశౌరి తెలిపారు. దీంతోపాటు విదేశీ విమానాలు వచ్చేందుకు వీలుగా రన్‌వే పెంచాలన్నారు. అందుకోసం దావాజీగూడెం - ఉంగుటూరు మధ్య ఉన్న ఏలూరు కెనాల్‌పై వంతెన నిర్మించే పనులు త్వరలో మొదలవుతాయన్నారు. నూతన రన్‌వే కోసం బైపాస్‌ను మూసివేస్తున్న క్రమంలో 4 కిమీ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టాలని ఎంపీ బాలశౌరి సూచించారు. దీంతోపాటు సోలార్ పవర్ సామర్థ్యాన్ని పెంచి విద్యుత్తును అందజేయాలన్నారు.

గన్నవరం నుంచి న్యూయార్క్‌కి ఫ్లైట్.. రానున్న రెండు మూడేళ్లలో గన్నవరం నుంచి న్యూయార్క్‌కి ఫ్లైట్ సర్వీస్ తెచ్చేలా సదుపాయాలు ఉండాలని ఎంపి బాలశౌరి ఆకాంక్షించారు. గన్నవరం నుంచి విదేశాలకు విమానాలు నడపడమే లక్ష్యమని ఎంపీ బాలశౌరి తెలిపారు. అదేవిధంగా దుబాయ్, సింగపూర్, థాయ్‌లాండ్, శ్రీలంకలకు విమానసర్వీసులు తెచ్చేందుకు చర్యలు




తీసుకుంటున్నామన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఇంటర్నేషనల్ టెర్మినల్ పనులు పూర్తి చేయాలన్నారు. వారణాసి, కొచ్చిన్, పూణే కోల్‌కత్తాకు నూతన సర్వీసులు త్వరలో వస్తాయి అని ఎంపీ పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఏలూరు కెనాల్ పై వంతెన నిర్మించి, ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతి వారం పనులపై రివ్యూ జరగాలి, ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీ సూచించారు. ఇతర ఇబ్బందులు ఎమైనా ఉంటే జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎయిర్పోర్ట్ డైరెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్.ఎన్.పాల్ కు కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలి

* ఆ భూమిని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలి
* కూటమి ప్రభుత్వానికి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ విజ్ఞప్తి
* భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేత
* పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మానవతా వాది కాదని బి.వి.రామ్ విమర్శ

**విశాఖపట్నం, అక్టోబర్ 5 (జనస్వరం) :** హిందూ వాదినని శారదా పీఠాధిపతిని అంటూ మోసం చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతికి గత ప్రభుత్వం కేటాయించిన భూమిని.. కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న భూమి ని విశాఖలోని పాత్రికేయులకు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆన్లైన్ ద్వారా కూడా అప్లై చేసుకున్నారు. ఇదే అంశమై శనివారం.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు బి.వి. రామ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హిందూ మతం పేరుతో ప్రజల్ని నమ్మించి మోసం చేస్తున్న నయవంచకుడు ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) అని రామ్ ఆరోపించారు. అతను గత వైసీపీ ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరించారన్నారు. అందుకే రామతీర్థంలో శ్రీరామ విగ్రహానికి శిరచ్ఛేదం జరిగినా కనీసం స్పందించలేదని ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వైఎస్ జగన్ సర్కారు ఎస్.ఎన్.పాల్ కు భీమిలిలో 15 ఎకరాల భూమిని ధార దత్తం చేసిందని పేర్కొన్నారు. తాజాగా తిరుపతిలో లడ్డు అపవిత్రమైందని వార్తలు వినవస్తున్న నేపథ్యంలో కూడా కనీసం అయన స్పందించలేకపోయారన్నారు. అందుకే ఈ విషయంలో స్పందించాలని, అసలు హిందువో కాదో స్పష్టం చేయాలని తాను 48 గంటల గడువు ఇచ్చినా హిందుత్వాన్ని నిరూపించ లేకపోయారన్నారు. ఈ క్రమంలోనే స్వరూపానందేంద్ర సరస్వతి హిందువు కాదని భావిస్తూ అతని పేరును ఎస్.ఎన్.పాల్ గా మార్చివేశానని పేర్కొన్నారు. ఏది ఏమైనా అతనికి భీమిలి లో కేటాయించిన 15 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉందన్నారు.

జగన్ మానవతా వాది కాదు : పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి తను మానవతా వాదినని చెపుతుండడాన్ని బీవీ రామ్ తప్పు పట్టారు. జగన్ నిజంగా మానవతా వాది అయితే.. మణిపూర్ మారణ హోమంలో పెద్ద సంఖ్యలో క్రిస్టియన్స్ బాధితులుగా మారినప్పుడు జగన్ మానవత్వం ఏమైందని ప్రశ్నించారు.



వైయస్ జగన్ సోదరి షర్మిల చెబుతున్న విధంగా ఆయన క్రిస్టియన్ అయినప్పటికీ మణిపూర్ అంశంలో స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. మరో వైపు చెల్లెలు సునీతను ఎందుకు క్షోభ పెడుతున్నారని, సొంత బాబాయ్ వివేకానంద హత్య కేసు లో దోషులను.. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఎందుకు గుర్తించ లేకపోయారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిసిన వారులోటిడిపి8వవార్డ్అధ్యక్షుడుసిహెచ్.గోపితదితరులుపాల్గొన్నారు.

# ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నూకల బాలాజీ బాధ్యతలు స్వీకరణ

**- సత్కరించిన కాకాని తరుణ్**

**విజయవాడ, అక్టోబర్ 5 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నూకల బాలాజీకి ఆంధ్ర ప్రదేశ్ అడ్వెంచర్ టూరిజం ఫోరమ్ ప్రెసిడెంట్, ఏపీ చాంబర్స్ టూరిజం ప్యానెల్ వైస్ చైర్మన్, అమరావతి బోటింగ్ క్లబ్ చైర్మన్ డా.తరుణ్ కాకాని దుశ్శాలువ కప్పి పూల మొక్క అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం పర్యాటక దినోత్సవ సందర్భం గా ఉత్తమ ఇన్బౌండ్ అడ్వెంచర్ టూర్ ఆపరేటర్ కేటగిరీలో అవార్డు అందుకున్నందుకు కాకాని ని ఏపీటీడీసీ చైర్మన్ బాలాజీ అభినందించారు. రాష్ట్రంలో మరిన్ని అడ్వెంచర్ స్పోర్ట్స్ స్థాపనకు, దేశీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి కి సహకరించాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన కాకాని, ఇటీవల వరదలలో అతలకుతలం అయిన బెజవాడలోని భవానీ ఐలాండ్ ను త్వరితగతిన బాగుచేసి టూరిస్టులకు అందుబాటులోకి తేవాలని సీఎం చంద్రబాబును, టూరిజం మంత్రి కందుల దుర్గేష్ ని, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీని టూరిజం అధికారులను కోరారు. వరదలలో నష్టపోయిన ప్రైవేట్ ఆపరేటర్స్ ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఆంధ్రుల అన్నపూర్ణమ్మ "డొక్కా సీతమ్మ"

* డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు సీత డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించాం
* 250 మందికి అన్నదానం
* జనసేన పార్టీ వీర మహిళ విజయ కుమారి



**విజయవాడ అక్టోబర్ 5 (జనస్వరం) :** ఆంధ్రుల అన్నపూర్ణ అనగానే మనకు గుర్తొచ్చే పేరు డొక్కా సీతమ్మ అని స్థానిక సెంట్రల్ నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళ విజయకుమారి అన్నారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయం చేస్తూ విలువలు కలిగిన వ్యక్తులను మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని చెప్పినట్లు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించినట్లు తెలిపారు. గురువారం సెంట్రల్ నియోజకవర్గంలోని 58వ డివిజన్ బైబిల్ రోడ్డు ఆంజనేయస్వామి గుడి దగ్గర అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ తరుణంలో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జనసేన వీర మహిళ విజయకుమారీ ఆధ్వర్యంలో 250 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జ్యోతిశ్వరి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలుపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలి





**పుట్టపర్తి, అక్టోబర్ 5, జనస్వరం :** పి ఎమ్ టీ బీ ఎమ్ బి ఏ (ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలపై అవగాహన కార్యక్రమం వేగవంతం చేయాలి అని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు.శనివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో టీబీ నియంత్రణపై ఎలాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులు వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో తనకల్లు మండలంలో అధిక కేసులు నమోదు ఉన్నాయని గణాంకల్ చెబుతున్నాయని తెలిపారు,శ్రీ సత్య సాయి జిల్లాలో మొత్తం టీబి యూనిట్లు -8.మొత్తం నమోదైన టీబి కేసులు జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు 1750 టీబి కేసులు నమోదు ఉన్నాయని, జిల్లాలో ఎంతమంది టిబి అంబాసిడర్ గా ఉన్నారు. వారిని గుర్తించాలని తెలిపారు.టీబి వ్యాధిగ్రస్తునికి హెచ్ ఐ వి పరీక్ష, మధుమేహం పరీక్షలు మొత్తం 1717 కేసులకు ఎంతమందికి పరీక్షలు నిర్వహించారు.నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ వో కొండయ్య,డి ఎమ్ హెచ్ ఓ , డా .పీ ఎస్ మంజువాణి మేడం గారు,డి ఎల్ టీ ఓ డా.తిప్పయ్య ,డా,రఘు - ఆర్ డీటీ హాస్పిటల్ తరపున మరియు ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

## - ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి : సుప్రీం కోర్టు

**అక్టోబర్ 5, జనస్వరం న్యూస్ :** ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించిది. ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని సుప్రీంకోర్టు పేర్కొన్నది. జర్నలిస్టులు రాసిన కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి ఆయా జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని పేర్కొన్నది. అదేవిధంగా జర్నలిస్ట్ అభిషేఖ్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ మంజూరు చేసింది. ఈ తీర్పుపై జిల్లాలోన జర్నలిస్టుల సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.



# కనకదుర్గ అమ్మవారి సేవలో మండలి రాజేష్



**విజయవాడ, అక్టోబర్ 5 (జనస్వరం) :** ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో శనివారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ కుటుంబ సమేతంగా అన్నపూర్ణ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎక్కడ కూడా భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, 39వ డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్, 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## - ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా నాయకులు మంజునాథ్

**అనంతపురం, అక్టోబర్ 5 (జనస్వరం) :** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ దసరా సెలవులు ప్రారంభమై కూడా పాఠశాల నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా నాయకులు మంజునాథ్ డిమాండ్ చేశారు. అనంతపురం లో నిర్వహించడం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తూ ఇష్ట రాజ్యాంగా పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారన్నారు. విద్యార్థులకు సెలవులు ఇచ్చినా కూడా వాళ్లకు స్వేచ్ఛ లేకుండా మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న యాజమాన్యంపై జిల్లా విద్యాశాఖ అధికారులు, కానీ మండల విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తున్న పాఠశాలల యాజమాన్యంపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని వారిని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు..

# బాలికపై అత్యాచారం నిందితుడిపై పోక్సో కేసు నమోదు



**అమడగూరు, అక్టోబర్ 05, జనస్వరం :** శ్రీ సత్యసాయి జిల్లా అమడగూరు మండలంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 12 ఏళ్ల మైనర్ బాలికపై వరుసకు అన్నయ్య అయ్యే యువకుడు గత సంవత్సరం నుండి పలు మార్లు అత్యాచారం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. బాలిక కడుపునొప్పితో ఆసుపత్రికి తీసుకెళ్లగా, ఆమె గర్భవతి అని వైద్యులు నిర్ధారించారు. బాలికను కుటుంబ సభ్యులు ప్రశ్నించగా, నిందితుడి ఘాతుకం బయటపడింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు, అమడగూరు పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచేందుకు సిద్ధమయ్యామని పుట్టపర్తి సబ్ డివిజన్ ఇంచార్జ్ డి.ఎస్.పి ఏ. శ్రీనివాసరావు వెల్లడించారు. బాలిక భవిష్యత్తు కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు, ఎస్ సి డబ్ల్యూ సి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక ఎస్సై వెంకటనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత మహిళకు ఖచ్చితంగా సహాయం అందిస్తాం




**పాయకరావుపేట, ఆక్టోబరు 5, జనస్వరం :** భర్తను కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్న పట్టణంలోని రాజీవ్ నగర్ కోలనీకి చెందిన ఆరుగుల నాగదుర్గ కుటుంబానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ లతో మాట్లాడి కచ్చితంగా సహాయం అందిస్తామని జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గెడ్డం బుజ్జి అన్నారు. బాధిత మహిళ నాగదుర్గ శనివారం గెడ్డం బుజ్జిని కలిసి తన కుటుంబం యొక్క స్థితిగతులను తెలియజేసింది. ఈ సంధర్భంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు కూడా వచ్చే విధంగా కృషి చేస్తామని గెడ్డం బుజ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రక్షణ పోరాట సమితి వ్యవస్థాపకులు ఆరుగుల మోషే , జనసేన పార్టీ నాయకులు తుమ్మలపల్లి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరుగుల కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట తహశీల్దారుగా బాధ్యతలు



**పాయకరావుపేట, అక్టోబరు 5, జనస్వరం :** పాయకరావుపేట తహశీల్దారుగా జి సత్యనారాయణ శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగుల సాదారణ బదిలీల్లో భాగంగా తహశీల్దారు సత్యనారాయణ కశింకోట మండలం నుంచి పాయకరావుపేట మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ ఇక్కడ పనిచేసిన తహశీల్దారు కళ్లెం జై ప్రకాష్ ను అధికారులు అల్లూరి సీతారామరాజు జిల్లా, దుంబ్రిగుడ మండలానికి బదిలీ చేశారు. ఈ సంధర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు సత్యనారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, వినతిపత్రాలు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బంది, విఆర్వోలను ఆదేశించామని తెలిపారు.

# పిడుగుపాటుకు యువకుడు మృతి



**నంద్యాల అక్టోబర్ 5 జనస్వరం :** నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలో పిడుగుపాటుకు యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. వెలుగోడు మండలం రేగడ గూడూరు గ్రామానికి చెందిన శివగంగాధర్ గా గుర్తించారు. శనివారం ఉదయం మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వెలుగోడు మండలం రేగడ గూడూరు అలగనూరు గ్రామాల మధ్య తెలుగు గంగా వంతెనపై ఉంచిన మొక్కజొన్న ధాన్యాన్ని ఆరబెట్టుకొని అక్కడే నిద్రిస్తున్న యువకుడు పిడుగుపాటుకు మృతి చెందాడు. పిడుగుపాటుకు ఉలిక్కిపాటు గురైఅక్కడికక్కడే మృతి చెందాడు. వెలుగోడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పిడుగులు పడే సమయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.